జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## గ్రేటర్‌లో విలీనాలు.. హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్ట సవరణకు సంబంధించిన వివాదంలో తెలంగాణ హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పలు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీన చేయడానికి జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ

మిగతా1 2లో..

## యాదాద్రిలో గోదాదేవి ఉత్సవాలు


యాదగిరిగుట్ట,డిసెంబర్25(ప్రజాజ్యోతి): ప్రముఖ వైష్ణవ క్షేత్రం యాదగిరిగుట్టలో తిరుప్పావై ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. గురువారం గోదాదేవి చేపట్టిన వ్రత పర్వాన్ని పూజారులు నిర్వహించారు. పదో పాశుర పఠనంతో కొనసాగిన ధనుర్మాస వేడుకల్లో ప్రధాన పూజారి పాశుర

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 26 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 291 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:38 AM , సూర్యాస్తమయం : 06:02 PM. దిన ఆనందాది యోగము : సౌమ్య యోగము , ఫలితము: సర్వ సౌభాగ్యం, కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# 370 రద్దుతో కాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు

గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు

లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం

జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

లక్నో,డిసెంబర్25(ప్రజాజ్యోతి): ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశాం అన్నారు. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు

మిగతా 2లో..





# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక
- హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు
- విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు
- పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్
- క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

హైదరాబాద్/ విజయవాడ,డిసెంబరు25 (ప్రజాజ్యోతి): క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్టాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ

మిగతా 2లో..

# వేలకోట్లు సంపాదనలో ఇద్దరు మంత్రులు

- ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు
- కొంతమంత్రి మంత్రులు భూ దందాలతో సంపాదన
- దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం
- సిఎంగా రేవంత్ భాష పద్ధతిగా లేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు . వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి

మిగతా 12లో..



## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్ట్ కీలక నేత గణేశ్ హతం

మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి



భువనేశ్వర్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణెశిశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పు÷-లలెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెశిష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చె÷-లలెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు.

# కర్నాటకలో ఘోర బస్సు ప్రమాదం

- టూరిస్ట్ బస్సును ఢీకొన్న కంటెయినర్ లారీ
- మంటలు చెలరేగడంతో 17మంది బుగ్గి
- క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స
- రాష్ట్రపతి , ప్రధాని మోడీ సంతాపం

బెంగళూరు,డిసెంబర్25(ప్రజాజ్యోతి): కర్నాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవరగుండనహల్లి శివారులో తెల్లవారు 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళ్తున్న

మిగతా 12లో..



## ఉమ్మడి ఎపిలో దోపిడీ పునరావృతం

- జలదోపిడీ జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం
- మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి విమర్శలు

సూర్యాపేట,డిసెంబర్25(ప్రజాజ్యోతి): సమైక్యాంధ్రలో మాదిరిగానే జల దోపిడీ మొదలైందని మాజీ మంత్రి గుంటకండ్ల జరగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని,

మిగతా 12లో..

## తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం

నీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ

ప్రాజెక్టులను సందర్శించనున్న కమిటీ సభ్యులు

అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని ప్రకటన

హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక కమిటీ వేసి ప్రాజెక్టులను సందర్శించనున్నారు టీబీజేపీ నేతలు. తెలంగాణ ద


మిగతా 12లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ

నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై ఆరా

నిందితులందరినీ పిలిచి విచారించిన సిట్

పెన్‌డ్రైవ్ డేటా ఆధారంగా ప్రశ్నల వర్షం



హైదరాబాద్, డిసెంబర్25(ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. రాధాకిషన్‌రావు, తిరుపతన్న, శ్రవణ్‌రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. రెండ్రోజుల క్రితమే ప్రణీత్‌రావు, ప్రభాకర్‌రావును కలిపి విచారించిన అధికారులు.. ప్రభాకర్‌రావు కుమారుడు నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నించారు. ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణ ముగియనుండటంతో ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దక్కన్ కిచెన్ యజమాని నందకుమార్‌ను కూడా సిట్ విచారించింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నందకుమార్ గతంలో అరెస్టయ్యారు. ఫోన్‌ట్యాపింగ్ కారణంగా ఎమ్మెల్యేల కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. దీంతో నందకుమార్ వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసింది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ గురువారంతో ముగియనుండటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్.

మిగతా 2లో..

# సంపాదకీయం

## పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి?

తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాదని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్థాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ

మొదటిపేజీ తరువాయి..

అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.



# 370 రద్దుతో కాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు



మొదటిపేజీ తరువాయి..

అమలుచేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడింది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాంలోనే ఢిల్లీ మెట్రో ప్రారంభమైంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుందని అన్నారు. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవు తున్నాయని అంటూ... మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసిందని అన్నారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు. కాగా, సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో 230 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మితమైన రాష్ట్ర ప్రేరణా స్థల్ జాతీయ స్మారక సముదాయంలో అటల్ బిహారీ వాజ్‌పేయితో పాటు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల ఆదర్శాలకు అనుగుణంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంద్ బెన్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రిలో గోదాదేవి ఉత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

విశిష్టతను వివరించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్ది పూజించారు. వేకువజామున కొనసాగిన ఈ వేడుకల్లో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హారతి నివేదన జరిపారు. ప్రధాన ఆలయంలో నిత్య కైంకర్యాల్లో భాగంగా శ్రీ సుదర్శన నరసింహ హోమం, శ్రీ లక్ష్మి నరసింహ కల్యాణోత్సవం పర్వాలను పాంచరాత్ర ఆగమ శాస్త్ర రీత్యా కొనసాగించారు. ఆలయ మహా ముఖమండపంలో అష్టోత్తర పర్వం కొనసాగింది.

# గ్రేటర్‌లో విలీనాలు.. హైకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి..

దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టి హైకోర్టు.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. పిటీషన్‌లో ప్రధానంగా తుక్కుగూడ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేయడాన్ని



సవాల్ చేస్తూ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పిటీషనర్ అభిప్రాయాలు తీసుకోకుండా మరుసటి చర్యలు తీసుకున్నారన్నది ప్రధాన వాదన. దీనిపై ప్రభుత్వం తరపున కౌంటర్‌ను దాఖలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ



మొదటిపేజీ తరువాయి..

శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు తెలుగు రాష్ట్రాల్లోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సతీమణి భారతి, తల్లి విజయమ్మ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మెదక్ చర్చిలో ఏటా ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు వైభవంగా సాగాయి. విజయవాడ గుణదల మేరీమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా ఉంది. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. చర్చిలన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలతో సందడిగా మారాయి. ఈ వేడుకలు జిల్లాలో శాంతి, సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చర్చి లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఏసు క్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో పిల్లల సందడి చర్చికి మరింత శోభను తీసుకువచ్చింది. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చిలలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చిలలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్ఐ, సీయోను, పెంతేకొస్తు చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దిల్లీలోని కెథెడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంప్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. . ఈ సందర్భంగా కొందరు క్రైస్తవులతో కలిసి ఆయన ప్రార్థనలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. దీనికి ముందు ఆయన ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇక, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు సందేశం బలమైన సమాజాన్ని నిర్మిస్తోందన్నారు. యేసుక్రీస్తు బోధనలు శాశ్వత శాంతిని నెలకొల్పడంతో పాటు మానవుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయన్నారు.

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

అమరావతి,డిసెంబర్25: దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న



గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి, అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలోమీటర్లు జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఆరోజు అణు పరీక్షలు చేస్తే డబ్బులు ఇవ్వమని అమెరికా ఆంక్షలు పెడితే.. తనకు దేశం ముఖ్యమని అణుపరీక్షలు చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని వెల్లడించారు. నాడు వాజ్‌పేయి కార్గిల్ యుద్ధం.. నేడు మోదీ ఆపరేషన్ సింధూర్ చరిత్రలో మిగిలి పోతాయన్నారు. దేశం జోలికి వస్తే ఖబడ్దార్ అని నిరూపించిన నాయకులు వాజ్‌పేయి, నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు శాశ్వతంగా స్ఫూర్తిని ఇస్తారని.... దేశం కోసం బతుకుతారని, దేశం కోసం ఆలోచిస్తారన్నారు. మరికొంత మంది నాయకులు మాత్రం స్వార్థం కోసమే ఆలోచిస్తారని.... స్వార్థం కోసమే పని చేస్తారని విమర్శించారు. ఈ భారతదేశం ఉన్నంత కాలం భారతీయుల గుండెల్లో ఉండే వ్యక్తి వాజ్‌పేయి అని స్పష్టం చేశారు. అందుకే అమరావతిలో విగ్రహం, స్మృతి వనం పెట్టుకున్నామని వివరించారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్, వాజ్‌పేయి చేసిన సేవలు గుర్తుండిపోయేలా ఎన్డీఏ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుందని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ దేశం 11వ స్థానంలో ఉంటే... మోదీ సారథ్యంలో నాలుగో స్థానంలోకి తెచ్చారన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తయారు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ సత్తా, ఆ శక్తి నరేంద్ర మోదీకి ఉందన్నారు. ఆరోజు వాజ్‌పేయి, ఎన్టీఆర్... దేశం కోసం ఆలోచించారని, తెలుగు జాతీ కోసం ఆలోచన చేశారని.. నేడు మోదీ, తాను కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు. అమరావతిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఇంకా గేర్ పెంచుతామన్నారు. ఐటీకి సంబంధించి సైబరాబాద్‌లో హైటెక్ సిటీని ఓపెన్ చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలోనే ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీల ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమీ తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరం చూశామన్నారు. కొంతమంది అబద్దాలు ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

# తిరిగి వినియోగంలోకి వచ్చిన మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయ సేవలు

## ఆనందాన్ని వ్యక్తం చేస్తున్న వినియోగదారులు



**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాలఓ ఉన్నా పాస్ పోర్ట్ కార్యాలయ సేవలు తిరిగి వినియోగంలోకి వచ్చాయి. గత రెండు, మూడు నెలలుగా మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయ సేవలు నిలిచి పోవడంతో విద్యార్థులకు, ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యారు. ఇందులో పురుషులతో పాటు మహిళలు, కుటుంబ సభ్యులతో వచ్చి పాస్పోర్ట్లకు దరఖాస్తు చేసుకుంటున్నారు. త్వరగా వినియోగంలోకి తేవాలని పాస్ పోర్ట్ దర ఖాస్తు దారులు కోరారు. పాస్ పోర్ట్ అత్యవసరం ఉన్నవారు ఆన్లైన్లో కరీంనగర్, హైదరాబాద్ లాంటి ప్రాంతాలలోని పాస్ పోర్ట్ కార్యాలయాల నుంచి పొందటానికి ఆన్ లైన్లో స్లాట్ బుక్ అక్కడి వెళ్లి తప్పే చేసుకున్నారు. పోలీసుల విచారణ తదితర అన్ని తనిఖీల అనంతరం ఒక వారం లేద పది, పదిహేను రోజుల్లో వారి చిరునామాకు పోస్ట్ పోర్ట్ పుస్తకాలు వచ్చాయి. ఆర్థికంగా, శారీరకంగా ఇబ్బందులు పడ్డారు. ఎదో సామెత లాగా మంచిర్యాల పాస్ పోర్ట్ కార్యాలయ సేవలు తాత్కాలికంగా నిలిచి పోవడంతో ఇబ్బందులు పడ్డారు. అసలు విషయం ఏమిటంటే ఈ కార్యాలయంను కొన్ని ఏళ్ల క్రితం మంచిర్యాల రైల్వే స్టేషన్కు దగ్గర ప్రధాన తపాలా కార్యాలయముకు చెందిన ఒక చిన్న భవనంలో ఏర్పాటు చేసి పాస్ పోర్ట్ సేవలను కొనసాగిస్తున్నారు. కరీంనగర్ లేదా హైదరాబాద్లో ఉన్న పాస్ పోర్టు కార్యాలయాలకు ఈ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు, ప్రజలకు దూర భారం అయినందున మంచిర్యాలలో కూడా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఎంతోమంది పాస్ పోర్ట్ కోసం వచ్చి దరఖాస్తులు పెట్టి తీసుకుంటున్నారు. ఈ కార్యాలయం పాత పురాతన భవనం కావడంతో మరమ్మతుల పనులను మొదలు పెట్టారు. దాంతో మంచిర్యాల రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న పాస్ పోర్ట్ కార్యాలయ సేవలను మొబైల్ వ్యాన్లో ఈ సేవలను మొదలు పెట్టి, పాస్ పోర్ట్ కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా మొబైల్ వ్యాన్ ఏర్పాటు చేశారు. వ్యాన్ లో కెమెరా ఇతర అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ప్రతిరోజు దాదాపు 40 మందికి పైగా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించి అప్లై చేస్తున్నారు. తిరిగి ప్రస్తుతం మొబైల్ వ్యాన్లోనే పాస్ పోర్ట్ సేవలను కొనసాగిస్తున్నారు. దాంతో తిరిగి అందుబాటులో తమకు సేవలు అందుబాటులోకి రావడం తో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూడా 40 మందికి పైగా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించి అప్లై చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# చైన మాంజా అమ్మిన, వినియోగించిన కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ నితిక పంత్



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** చైనీస్ మాంజా నైలాన్/సింథటిక్ దారంతో గాజుపొడి పూతతో తయారై కారణంగా అత్యంత ప్రాణాంతకమని వాహనదారులు, పాదచారులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ నితికా పంత్ అన్నారు. ద్విచక్ర వాహనాలపై వేగంగా ప్రయాణిస్తున్న సమయంలో ఈ దారం మెడకు లేదా ముఖానికి తగిలితే తీవ్రమైన గాయాలు, రక్తస్రావం జరిగే ప్రమాదం. దారం చాలా సన్నగా ఉండటంతో గాలిలో వేలాడుతున్నట్లు కనిపించదని పేర్కొన్నారు. వాహనదారులు పూర్తిగా ముఖాన్ని కవర్ చేసే విండ్ షీల్డ్ ఉన్న హెల్మెట్ ధరించాలని, ఫ్లైఓవర్లు మరియు గాలిపటాలు ఎక్కువగా ఎగిరే వాహనాలు వేగాన్ని తగ్గించాలని సూచించింది. చైనీస్ మాంజా అమ్మకం, వినియోగం చట్టరీత్యా నేరమని, పర్యావరణ పరిరక్షణ చట్టం , భారతీయ న్యాయసంహిత కింద భారీ జరిమానాతో పాటు ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలియజేసారు. చైనీస్ మాంజా అమ్మకం రవాణా లేదా సంబంధిత సమాచారం వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా తెలియజేయాలని జిల్లా ప్రజలకు తెలుస్తుంది.

# మంచిర్యాల కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్లో అరుదైన శస్త్ర చికిత్స



## డాక్టర్ నవీన్

**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్లో అరుదైన శాస్త్ర చికిత్సను జరిపారు. వివరాల ప్రకారం పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పట్టణానికి చెందిన అభిరామ్ అనే 10 సంవత్సరాల బాలుడిని తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న ఆ బాలుడి తల్లిదండ్రులు మంచిర్యాల కేంద్రంలోని "కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్"కు చెందినా డాక్టర్ నవీన్ అడెపుని సంప్రదించారు. డాక్టర్ నవీన్ ఆ బాలుడికి వైద్య పరీక్షలను నిర్వహించి కొలనో స్కోపీ ద్వారా బాబు రెక్టల్లో ఉన్న ఒక కణితిని గుర్తించారు. ఆ కణితిని హాట్ స్నేర్ పరికరం ద్వారా అత్యంత చాకచక్యంగా, విజయవంతంగా ఎటువంటి కుట్లు, కోతలు లేకుండా అరుదైన శస్త్ర చికిత్స ద్వారా తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ గురువారం మాట్లాడుతూ, చిన్న పిల్లల్లో ఇటువంటి కణితులు రావడం చాలా అరుదైనవని, ఇటువంటి కణితులు తొలగించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులకు గురిచేస్తాయని, అందుకే వీటిని తొలగించామని తెలిపారు. కేవలం హైదరాబాదు కార్పొరేట్ హాస్పిటల్లో మాత్రమే చేయగల ఇటువంటి అరుదైన చికిత్సను మన మంచిర్యాల లోని మన కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ అందుబాటులో ఉందని, ఈ సదుపాయాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. ఈ సందర్భంగా బాబు తల్లిదండ్రులు డాక్టర్ నవీన్కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరికలు





**జన్నారం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని రేండ్ల గూడ ఉప సర్పంచ్ చెటుపల్లి భూపతి,చెవుల గంగాధర్,బుర్ర కిరణ్,గంగన్న,పూర్ణచందర్,మొర్రిగూడ సర్పంచ్ తాల్లపెల్లి విజయ లచ్చన్న,ఉప సర్పంచ్ ఆత్రం సోంబాయి బాదేరావు,వెంకటాపూర్ సర్పంచ్ మెస్రం రాజ్ కుమార్,ఉప సర్పంచ్ సిపెల్లి రాజన్న,మరికొందరు గురువారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పలు గ్రామాల సర్పంచులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, ప్యాక్స్ చైర్మన్ అల్లం రవి, మాజీ ఎంపీటీసీ అల్లం వెంకటరాజం, సుధాకర్ నాయక్, తాళ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'బ్రతుకంతాబాల్యమే' పుస్తకావిష్కరణ



**ఖానాపూర్ డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా విశ్రాంత ఎంపీడీవో చట్ల గజ్జారాం రచించిన "బ్రతుకంతా బాల్యమే" అనే వచన కావ్యాన్ని గురువారం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ప్రముఖ కవి డా.అప్పాల చక్రధారి అధ్యక్షతన డాక్టర్ గోపు కిషన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా డా.దామెర రాములు, విశిష్ట అతిథులుగా డా.కృష్ణంరాజు, డా.మురళీధర్, పత్తి శివప్రసాద్, మునిమడుగుల రాజారావు, కవులు కళాకారులు, బంధుమిత్రులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ కవి బొందిడి పురుషోత్తమరావు సవివరంగా పుస్తక సమీక్ష నిర్వహించారు. తెరవే అధ్యక్షులు డా.నేరెళ్ల హనుమంతు సభా సమన్వయకర్తగా సభను విజయవంతంగా నడిపించారు. ఈ పుస్తకం మనిషి జీవితంలోని ప్రతి కోణాన్ని స్పృశిస్తుందని, ఆదర్శవంతమైన జీవనం గడపడానికి దోహదపడుతుందని, సరళమైన సంస్కారవంతమైన భాషలో కవి చట్ల గజ్జారాం కవిత్వీకరించడం ప్రశంసనీయమని, ఇది ప్రచురితమైన అతని మూడవ కావ్యమని, ఇదివరకు "కౌమారామృత శతకం" కిశోర గాంధీయం" అనే ప్రజా ఉపయోగకరమైన కావ్యాల్ని అందించినారని అన్నారు. ఇంకా ఎన్నో రచనలు చేయాలని డా. అప్పాల చక్రధారితోపాటు అనేకమంది కవులు కళాకారులు, వక్తలు గజ్జరామ్ను కొనియాడారు.

# 3వ రోజుకు చేరిన నిర్మల్ జర్నలిస్ట్ల రిలే నిరాహార దీక్ష



**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇల్ల స్థలాలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడో రోజుకు చేరుకున్నాయి. నిర్మల్ ఆర్టీవో కార్యాలయం ముందు ఈ దీక్షను కొనసాగిస్తున్నారు. దీనిలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పాత్రికేయులు మాట్లాడుతూ మూడు రోజుల నుండి మేము రిలే నిరాహార దీక్ష చేస్తున్నాము కానీ ఇప్పటివరకు ఏ అధికారి నుండి గాని ప్రభుత్వం నుండి గాని ఎటువంటి హామీ మాకు రాలేదు కాబట్టి ఈ యొక్క దీక్షను ఇలాగే కొనసాగిస్తాము. ప్రభుత్వం దిగివచ్చి మా యొక్క సమస్యలు పరిష్కరించినప్పుడు మేము ఈ యొక్క నిరాహార దీక్షను విరమిస్తామని ప్రెస్ క్లబ్ వారు తెలియజేయడం జరిగింది. కాబట్టి ఇకనైనా ప్రభుత్వము మొద్దు నిద్ర వదిలి జర్నలిస్టుల పరిష్కారం కొరకు తగు చర్యలు చేపడతారని ఆశిస్తున్నామని తెలిపారు లేని పక్షంలో ఈ యొక్క దీక్షను మునుముందు ఇంకా తీవ్రతరం చేస్తామని దీక్ష వేదికగా హెచ్చరించారు. ఈ దీక్షకు పలు సంఘాలు మద్దతు తెలిపాయి. తెలంగాణ ముస్లిమ్స్ యూనియన్, చలనచిత్ర సంఘం,న్యూ డెమోక్రసీ టీచర్ల సంఘం, తెలంగాణ ఏక్తా సొసైటీ, సామాజికవేత్త డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ రామకృష్ణ ఐఎంఏ,బిజెపి నాయకులు పాల్గొన్నారు

# 10 టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ స్వరాజ్యంలో పాల్గొన్న లోతొర్రె సర్పంచ్



**జన్నారం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** 10 టీవీ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన (గ్రామ స్వరాజ్యం) అనే సర్పంచుల సమ్మేళనానికి జన్నారం మండలం లోతొర్రె గ్రామ సర్పంచ్ బోడ శంకర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోడ శంకర్ లోతొర్రె గ్రామంలో ఉన్న సమస్యలపై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా గూడ శంకర్ ను సన్మానించి ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ చేతుల మీదుగా మెమొంటోనీ అందజేశారు. గ్రామపంచాయతీ సమస్యలను 10టివి వేదికగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. మారుమూల ప్రాంతం నుండి తనకు ఆహ్వానం అందడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు .అందులో మీడియా సహకారం కూడా ఎంతో అవసరమన్నారు.

# పిఆర్టియు అధ్యక్షులు దురిశెట్టి శ్రీనివాస్ను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం



**ఖానాపూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలం పిఆర్టియు అధ్యక్షులుగా ఎంపికైన విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘ సామాజిక వర్గానికి చెందిన దురిశెట్టి శ్రీనివాస్ తో పాటు జిల్లా పిఆర్టియు నాయకులు బెజ్జంకి మురళిని అదే సామాజిక వర్గానికి చెందిన సంఘ సభ్యులు స్థానిక పోతులూరి శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నాయకులు కడార్ల గంగ నరసయ్య వెంకటాద్రి, జగన్ తుమ్మనపల్లి లక్ష్మణ్ వెంకటేష్ నరేష్ ప్రణయ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కేశవపట్నంలో పర్యటించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచులను సన్మానిచ్చిన బోథ్ ఎమ్మెల్యే – గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట మంతి





ఇచ్చొడ డిసెంబర్ 25 (ప్రజాజ్యతి) మండలంలోని కేశవపట్నం గ్రామంలో ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన అల్తాఫ్, ఉప సర్పంచ్ ఫెరోజ్ లను సన్మానించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ ఎమ్మెల్యే గా పోటీ చేసినా కేశవపట్నం ఓటర్లు పూర్తి సహకారం అందించారని, గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. ఏ సమస్య వచ్చినా మీ బిడ్డగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు,ఏనుగు కృష్ణారెడ్డి కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ఏసుప్రభువు శాంతికి దూత, పరిశుద్ధుడు



**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల్ జిల్లా సిసిసి లోని హోలీ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ పాల్గొన్నారు. హరికృష్ణ మాట్లాడుతూ, ఏసుప్రభువు శాంతికి దూత, పరిశుద్ధుడు. మన పాపాల కోసం ప్రాణం ఇచ్చి, మనల్ని రక్షించిన ప్రేమమయుడు. ప్రజలు దైవ భక్తితో సేవ చేస్తున్న క్రమంలో యేసువారు ప్రజలను ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. యేసుక్రిస్టు జన్మించిన ఈ శుభ సందర్భంగా, ఆయన బోధనలను పాటిద్దాం, ప్రేమ, శాంతి, సహనం విలువలతో ముందుకు వెళ్దామన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఫిలిప్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్ పేయికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో అటల్ బిహారీ వాజ్ పేయి 101వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అటల్ జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి దేశానికి చేసిన ఎనలేని సేవలను గుర్తు చేసుకున్నారు. భారత ప్రధానిగా ఉన్నపుడు విప్లవాత్మక నిర్ణయాలతో దేశ భద్రత, అభివృద్ధి విషయంలో తనదైన ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెడిసమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ మండల బీజేపీ నాయకులు రాంశంకర్ రెడ్డి ,సాహెబ్ రావ్, గంగారెడ్డి, పద్మాకర్,గిల్లి విజయ్, నరేంద్ర చారి, పుధరి రంజిత్, భరత్, రాము, నారాయణ, ఈర్ల విజయ్, చెన్న రాజేశ్వర్, ప్రకాష్, ధావుజి నాయక్,రమేష్ తో పాటు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చామనపల్లి గ్రామంలోనీ సీతా రామాలయానికి రెండు లక్షల సొంత వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం



**లక్ష్మణ చాంద, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** మండలం లోని చామనపల్లి గ్రామంలో గల సీతా రామాలయ ఆలయానికి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ వారి రెండు లక్షల రూపాయల సొంత వ్యయంతో రోడ్డు ప్రక్కన గల ప్రహరీ గోడను నిర్మించినట్లు తెలిపారు. సీతారామాలయ గుడి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని సర్పంచ్ తెలిపారు ప్రహరీ గోడను సొంత ఖర్చులతో నిర్మించి నందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. దేవుని దీవెన వారిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగా రెడ్డి గ్రామ వీడిసి సభ్యులు తదితరులు ఉన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్పేయి 101వ జయంతి



**ఖానాపూర్ డిసెంబర్25 (ప్రజా జ్యోతి) :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి 101వ జయంతి సందర్భంగా, భారతీయ జనతా పార్టీ మండల పట్టన అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ కీర్తి మనోజ్ సీనియర్ నాయకులు బెజ్జరపు రాజేశ్వర్ ఆధ్వర్యంలో ద్వజారోహణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనతరం ఆసుపత్రి లో పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వాజ్పేయి గారు చేసిన సేవలను కొనియాడారు . కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేంధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి మదిరే శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేని రమేష్, జెట్టి సురేందర్, ఆసం సాయికృష్ణ, నాయకులు అనిల్ రావు, బత్తుల నారాయణ, రాపెల్లి రవీందర్,ఎనగందుల నారాయణ, దుర్గి అజయ్ గౌడ్,నాయిని సంతోష్ ,సందుపట్ల శ్రవణ్, ఇందర్ సింగ్, కమ్మరి భీమన్న తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం పట్టణంలోని తెలంగాణ చౌక్ లో జరిగింది.

# హస్తాన్ని వీడి కమలంలోకి లింగాపూర్ తండా సర్పంచ్

- ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరిన లింగాపూర్ తండా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు





**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లింగాపూర్ తాండ సర్పంచ్ రాథోడ్ ప్రతాప్, ఉప సర్పంచ్ రాథోడ్ వీరేందర్, తో పాటు వార్డు మెంబర్ లు ఆడే అనూష బాయ్, బాబు సింగ్, ఆడే అమిత రమేష్, జాదవ్ రాధిక రవీందర్ లు నేడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాభివృద్ధికి అన్నివిధాల కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాంశంకర్ రెడ్డి, నారాయణ, ప్రకాష్, గంగారెడ్డి, సాహెబ్ రావ్, ధావుజి నాయక్, చెన్న రాజేశ్వర్, ఈర్ల విజయ్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండలో ఘణంగా క్రిస్మస్ వేడుకలు

## పాల్గొన్న గ్రామ నూతన పంచా యతీ పాలక వర్గం



**సిరికొండ, డిసెంబర్ 25, (ప్రజా జ్యోతి) :** క్రిస్మస్ వేడుకలు సిరికొండ మం డలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఏసు ప్రభు వును ఆరాధించే భక్తులు తెల్ల వారు జామునే చెర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నా రు. యెసు క్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ పర్వదిన శుభ సంద ర్భం గా పాస్టర్ నరేష్ఆహ్వానం మేరకు ప్రార్ధన మందిరానికి నూతనంగా గెలుపొందిన సిరి కొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రాజు తో పాటు వార్డు సభ్యులు షేక్ ఇ మామ్, కాస్బే రామారావు, గో ర్బండ్ సందీప్, సిరికొండ మం డల అధ్యక్షులు షేక్ ఇమామ్, మైనార్టీ చైర్మన్ ఎండి రంజాన్, జెల్ల భూమన్న లు పాల్గొని ఏ సుక్రీస్తు పుట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. పాస్టర్ వచ్చిన వారందరికీ ఘనంగా శాలువాలతో సన్మానంచేసి మిఠాయిలు తినిపించారు. గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరి కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్, మైనార్టీ చైర్మన్ ఎండి రంజాన్, నూత న సర్పంచ్ బొడ్డు దత్తాత్రి ఉప సర్పంచ్ తోకల రాజు, వార్డు స భ్యులు షేక్ ఇమామ్, కస్బేరా మారావు, గోర్బండ్ సందీప్, జే ల్లా భూమన్న, పాస్టర్ నరేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నిర్మల్ డీసీసీ అధ్యక్షులు ఎంఎల్ఏ బొజ్జు పటేల్





**ఖానాపూర్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి మండలంలో క్రైస్తవ సోదరులు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. క్రిస్టియన్ పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి. క్రిస్టియన్ సోదరీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ అందరి కుల, మతాలు, సమానమే నని తమకుల మతాలను ఆదరిస్తూ ఇతరమతాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ పెద్దలు, క్రిస్టియన్ సంస్థ సభ్యులు చర్చి పాస్టర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రధాన కార్యదర్శిని సన్మానించిన బీజేపీ సీనియర్ నాయకులు



**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ మురళీధర్ రావు పులాజి బాబా దర్శనం కొరకు ఉట్నూరు కు వెళ్తుండగా మార్గమధ్యంలో కొండాపూర్ బైపాస్ వద్ద వారిని బిజెపి సీనియర్ నాయకులు రావుల రామనాథ్ ఘనంగా సన్మానించడం జరిగింది. అక్కడికి చేరుకున్నటువంటి బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ అల్లం భాస్కర్, మరియు పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొండాజి శ్రావణ్, విజయ్ గిల్లి కౌన్సిలర్స్ ఏడిపల్లి నరేందర్, పద్మాకర్ పట్టణ కార్యదర్శి కందుల రవి, జింక సూరి, సుంకరి రాజేష్, నరేంద్ర నాగేందర్, అనిల్ కుమార్, సత్యనారాయణ, తదితరులు స్వాగతం పలకడం జరిగింది.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ జెండానే ఎగరాలి

**- కాంగ్రెస్ పార్టీ కోసం కలిసికట్టుగా పని చేయాలి**

**- రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది**

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, కుటుంబ కుమ్ములాటలతో ఆ పార్టీ పూర్తిగా కూలిపోవడం ఖాయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగిరేలా అందరం కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొత్త కాపు శివసేన రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన డీసీసీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఇందిరా పార్క్, రాజీవ్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. అక్కడ మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావుతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌కు చేరుకుని ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, రాష్ట్ర పశుసంవర్ధక



శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుతో వనపర్తి నియోజకవర్గానికి ఎలాంటి లాభం చేకూరలేదని, కేవలం కమిషన్ల కోసమే పనులు చేసి మధ్యలో వదిలేసిన నాయకులు నేడు ఆ ప్రాజెక్టుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి, మేమే నీరు తెచ్చామని చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. పదేళ్ల పాటు ప్రజల సమస్యలను పట్టించుకోని వారు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తూ వారి కలలను సాకారం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రానున్న



రోజుల్లో వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరఫున అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పెద్దలు తదితర పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదస్థలంలోనే సేవా స్ఫూర్తి

**ట్రాఫిక్ క్లియర్ చేస్తూ విద్యార్థులకు ధైర్యం చెప్పిన మంత్రి వాకిటి శ్రీహరి**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) బెంగళూరు జాతీయ రహదారి పై బాలానగర్ సమీపంలో ఈ రోజు ఉదయం స్కూల్ బస్సు బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. అదే సమయంలో వనపర్తి పర్యటనకు వెళు తున్న రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కాన్వాయ్‌ను ఆపి ప్రమాద స్థలానికి చేరుకున్నారు. అక్కడ జరిగిన పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ప్రమాదంలో ప్రమాదకరంగా నిలిచిన కారును మంత్రి స్వయంగా పక్కకు తోసి మార్గాన్ని



సురక్షితంగా మార్చారు. బోల్తా పడిన బస్సును క్రేన్ సాయంతో తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో హైదరాబాద్ వైపు రహదారిపై ఏర్పడిన భారీ ట్రాఫిక్ జామ్‌ను మంత్రి స్వయంగా ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ క్లియర్ చేశారు. గాయపడిన విద్యార్థుల వద్దకు వెళ్లి పరామర్శించిన మంత్రి, భయభ్రాంతులకు లోనైన విద్యార్థులకు ధైర్యం చెప్పారు. మెరుగైన చికిత్స అందేలా షాద్‌నగర్ వైద్యులకు ఫోన్ ద్వారా సూచనలు ఇచ్చారు. పరిస్థితిని దగ్గరుండి పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాద సమయంలో స్వయంగా చర్యలు తీసుకుని ట్రాఫిక్‌ను సర్దుబాటు చేయడం, విద్యార్థులకు ధైర్యం నూరిపోసిన మంత్రికి అటుగా ప్రయాణిస్తున్న ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలు కట్టే టాక్సీ వల్ల పథకాలను ప్రభుత్వము నడుపుతున్నప్పుడు

ప్రజా సంక్షేమ పథకాలకు పార్టీ పేర్లు ఎందుకు మంత్రుల ఎమ్మెల్యేల జీతభత్యాలు గవర్నమెంట్ కు ప్రజలు కట్టే టాక్సీ

కొల్లాపూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి
పట్టణ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో భారతీయ జనతా పార్టీ నాయకులు
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఒక కుటుంబం గురించి పదేపదే మాట్లాడడం సరికాదు ఎందుకంటే వచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు అంది జాగ్రత్తలు మరిచిపోయి గత టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించిన కుటుంబం గురించి పదేపదే మీటింగ్ బహిరంగ సభలలో మాట్లాడడం సమయాన్ని పబ్బం కడుపుకోవడమే తప్ప కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఆలోచన చేయడం లేదని బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు తమటం సాయికృష్ణగౌడు.రాష్ట్రంలోని మహిళలు ఎంతో గొప్పగా



జరుపుకునే బతుకమ్మ పండగ పండగకిచ్చే చీరలు ఇవ్వలేదు ఇందిరమ్మ చీరలు అని చెప్పి ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టి ప్రజలకు ఇస్తున్నారు అందులో గ్రామంలో ఒక నలుగురికి తప్ప మిగతా వారికి ఇవ్వలేని గ్రామాలలో గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ఇండ్లు రాజీవ్ గాంధీ ఇండ్లు రాహుల్ గాంధీ ఇండ్లు అని పేర్లు పెట్టుకుంటున్నారు కానీ తెలంగాణ పథకాలకు వీళ్ళ పేర్లకు ఏమి సంబంధం అని రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్
తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు కట్టే టాక్సీ వల్ల పథకాలు నడుస్తున్నప్పుడు వీళ్ళ పేర్లు ఎందుకు ప్రజలు కట్టే టాక్సీలా వల్ల మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ ముఖ్యమంత్రి గానీ జీతాలు తీసుకుంటున్నారు ప్రజలు కట్టే టాక్సీలను ఢిల్లీకి సూట్ కేసులో రూపకంలో మోస్తున్నారు.ఎమ్మెల్యేల ఇళ్ళ నుంచి మంత్రుల ఇళ్ల నుంచి ముఖ్యమంత్రి ఇల్లు నుంచి రాహుల్ గాంధీ ఇళ్ల నుంచి డబ్బులు ఇచ్చినప్పుడు పథకాలకు వాళ్ళ పేర్లు పెట్టుకోండి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కట్టే టాక్స్ ల నుంచి వచ్చే డబ్బులను వాడుకొని పథకాలకు వాళ్ళ పేర్లు పెట్టడం ఏంటి.కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక వ్యక్తి పేరు మీద పథకాలు ఎక్కడ లేవు తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు అన్నీ కూడా బిజెపి పార్టీకేంద్రం నుంచి వచ్చే నిధులే ఎక్కడ కూడా మోడీ పేరు పెట్టడం లేదు ఈ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ పంచాయతీలకు రాష్ట్రం నుంచి ఏమన్నా నిధులు ఇస్తున్నారో చెప్పే దమ్ముందా అని డిమాండ్ చేయడం జరిగినది.కార్యక్రమంలో.బిజెపి పార్టీ యువమోర్చా అధ్యక్షులు భరత్ చంద్ర కొల్లాపూర్ మండల అధ్యక్షులు కేతురు నారాయణ కొల్లాపూర్ టౌన్ అధ్యక్షులు కాడం శ్రీనివాసులు పరమేష్ రమేష్ యాదవ్ కురుమూర్తి రమేష్ గౌడ్ బాలకృష్ణ రమేష్ నాయక్ రాము శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగినది

## రైతు మృతి పై వదంతులు వ్యాపింప చేయకండి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలోని మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామం రైతు వేదిక వద్ద బుధవారం మధ్యాహ్నం ఉండవల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన రైతు జమ్మన్న వృద్ధాప్య,రక్తపోటు కారణంగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందితే దీనిపై పలు వదంతులను వ్యాపింపచేయడం తగదని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కొన్ని మీడియాల్లో రైతు మృతిపై వచ్చిన వార్తలపై కలెక్టర్ స్పందిస్తూ జమ్మన్న పండించిన 23 క్వింటాళ్లతో పాటు ఆయన బంధువు రఘు 120 క్వింటాళ్ల మొక్కజొన్నను తీసుకొని ఈ నెల 20న మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి అతని బంధువు రఘు తీసుకువచ్చారన్నారు.మొక్కజొన్న తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కేంద్రం సమీపంలోనే ఎండబెట్టడం జరిగిందన్నారు. మొక్కజొన్న తేమ 14 శాతం ఉన్నప్పుడు ఈనెల 23న కేంద్రం ఇన్చార్జి కొనుగోలు చేశారన్నారు.కొనుగోలు తర్వాత మొక్కజొన్న



ధర చెల్లింపు కోసం బయోమెట్రిక్ లో వేలిముద్ర వివరాలు ఇవ్వాలని కేంద్రం నిర్వాహకులు రఘుకు తెలియజేశారన్నారు. దాంతో రఘు ఈనెల 24న బొంకూరు గ్రామం నుంచి జమ్మన్నను వెంటబెట్టుకొని కలుకుంట్ల గ్రామానికి మధ్యాహ్నం చేరుకున్నారన్నారు.కొనుగోలు కేంద్రం వద్ద జమ్మన్న ఒక గంట సేపు మాత్రమే ఉండడం జరిగిందని,కానీ మీడియాలో జమ్మన్న నాలుగు రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉండాల్సి వచ్చిందనే వార్తల్లో వాస్తవం లేదన్నారు. బుధవారం బొంకూరు నుంచి కలుకుంట్ల రైతు వేదిక వద్దకు రాగానే జమ్మన్నకు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగిందన్నారు. వెంటనే మృతుడి బంధువులు అంబులెన్స్ పిలిపించి జమ్మన్న మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించారన్నారు.జమ్మన్నకు రక్తపోటు ఉండడంతో కొంతకాలంగా చికిత్స తీసుకుంటూ మందులు వాడుతున్నట్లు తెలిసిందని కలెక్టర్ తెలిపారు.జమ్మన్న మృతిపై పలు మీడియాలో వచ్చిన సమాచారం సరైనది కాదని పేర్కొన్నారు.

## జిల్లా పోలీసుల చాకచక్యంతో కాలేజీ బస్సు ప్రమాదంలో తప్పిన పెద్ద విషాదం

**- బాలానగర్ వద్ద బస్సు బోల్తా గాయపడిన విద్యార్థులను వెంటనే ఆసుపత్రికి తరలించిన పోలీసులు**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మణికంఠ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులను తీసుకుని హైదరాబాదు జలవిహార్‌కు బయలుదేరిన కాలేజీ బస్సు, మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామ శివారులో ప్రమాదానికి గురైంది. ముందుగా వెళ్తున్న కారు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, దానిని తప్పించబోయే క్రమంలో బస్సు



అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. ఈ బస్సులో ప్రయాణిస్తున్న 40 మంది విద్యార్థుల్లో 10 మందికి స్వల్ప గాయాలు కావడంతో, ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. గాయపడిన విద్యార్థులను తక్షణమే షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఎస్పీ జానకి, ఐపీఎస్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, బాలానగర్ ఎస్సైలు ప్రత్యక్షంగా ప్రమాద స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. రహదారిపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా, బస్సును పక్కకు తొలగించి మార్గాన్ని క్లియర్ చేశారు. పోలీసుల తక్షణ స్పందన, సమర్థవంతమైన చర్యల వల్ల పెద్ద ప్రమాదం తప్పి, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థులను ఆస్పత్రిలో పరామర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**- బాలానగర్ బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థుల చికిత్స, ప్రయాణ సౌకర్యాలపై అధికారులతో సమన్వయం**

మహబూబ్‌నగర్ డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ) బాలానగర్ మండలం కేతిరెడ్డి పల్లి పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన స్కూల్ బస్సు బోల్తా ప్రమాదంలో గాయాలపాలైన విద్యార్థులను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం షాద్‌నగర్‌లోని బుగ్గారెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి సముచిత వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్, ఆర్‌టీఓ రఘు దగ్గరుండి పర్యవేక్షించారు. స్వల్ప గాయాలు చెందిన విద్యార్థులకు ఆసుపత్రిలో చికిత్స అందించడమే కాకుండా, వారికి భోజనం, పండ్లు అందించి వారి స్వస్థలాలకు వెళ్లేందుకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు. ఎవరికి పెద్దగా ప్రమాదం జరగలేదని వైద్యుల నిర్ధారణ అనంతరం వారిని సురక్షితంగా పంపించినట్లు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. రవాణా ఏర్పాట్లు ఆర్‌టీఓ రఘు పర్యవేక్షించారు.
శుక్రవారం ఉదయం పెద్దాయపల్లి చౌరస్తా



సమీపంలోని సర్‌ోకంపెనీ వద్ద ఈ ప్రమాదం జరిగింది. నారాయణపేట జిల్లా మరికల్ గ్రామానికి చెందిన మణికంఠ ప్రైవేట్ కళాశాల, రిషి హైస్కూల్ విద్యార్థులు జలవిహార్ పర్యటనకు వెళ్తుండగా, ముందున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు బోల్తా పడింది. బస్సులో 47 మంది విద్యార్థుల్లో పలువురికి స్వల్ప గాయాలు కాగా, ఆరుగురిని వెంటనే షాద్‌నగర్ బుగ్గారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. జిల్లా పరిపాలన సమన్వయంతో తీసుకున్న ఈ త్వరిత చర్యలపై తల్లిదండ్రులు, స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

## హోటల్లో షార్ట్ సర్క్యూట్ తో మంటలు

-తప్పిన పెను ప్రమాదం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి): కరెంటు మీటర్ లో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున చెలరేగి అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సంఘటన గురువారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో మఖ్తల్ పట్టణంలో చోటుచేసుకుంది. నారాయణ పేట జిల్లా జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో 167 జాతీయ రహదారికి పక్కన ఉన్న శ్రీ రాఘవేంద్ర హోటల్లో విద్యుత్ మీటర్ లో షార్ట్ సర్క్యూట్ కావడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు
హోటల్లో తినుబండారాల కోసం ఉపయోగించే పెద్ద పెద్ద గ్రైండర్లు వల్ల వైర్లు వేడెక్కడంతో షార్ట్ సర్క్యూట్ రావడంతో మంటలు చెలిరేగి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం అయితే అదే సమయంలో అటుగా వెళుతున్న కొందరు అయ్యప్ప స్వాములు కరెంట్ మీటర్లు జలరేగుతున్న




మంటలను చూసి విద్యుత్ శాఖ వారికి సమాచారం ఇవ్వడంతో కరెంటు నిలిపివేయడం వల్ల పెను ప్రమాదం తప్పింది. రోజు వందలమంది టిఫిన్ చేసేందుకు వస్తూ ఉంటారు కానీ అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో హోటల్లో ఎవరూ లేకపోవడం వల్ల ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదు. షార్ట్ సర్క్యూట్ జరిగిందన్న సమాచారం తెలిసిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి కరెంటును ఎంపి వేయడంతో హోటల్లో ఎలాంటి నష్టం జరగలేదు.

## కబడ్డీ క్రీడాకారులకు జెర్సీ,షూ కిట్టులను పంపిణీ చేసిన పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

మల్దకల్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి డివిజన్): గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో కబడ్డీ శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు జెర్సీ,షూ కిట్టు లను గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,క్రీడాకారులకు తన వంతు



సాయం ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.చిన్నతనంలో విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించి మంచి నడవడికతో, పుట్టిన గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శిరీష రాజశేఖర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మాశమ్మ మొదటి.వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో

-బంగారు మైసమ్మకు ప్రత్యేక పూజలు చేసిన జగ్గారి విజయలక్ష్మి, సుధాకర్ రెడ్డి

చిన్నంబావి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామం విద్యుద్దీపాల కాంతులతో ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది. గ్రామదేవతగా,ముఖ్యంగా పశుసంపదను కాపాడే తల్లిగా భక్తుల విశ్వాసం పొందిన శ్రీశ్రీ బంగారు మైసమ్మ (మశమ్మ) తల్లి దేవాలయం తొలి వార్షిక మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కటాక్షంతో గ్రామమంతా మంగళ వాతావరణం నెలకొంది.కీ.శే. జగ్గారి సీతమ్మ, కీ.శే. జగ్గారి వెంకట్ రెడ్డి దంపతుల పవిత్ర జ్ఞాపకార్థం, వారి ఆశయాల సాధనగా కుమారుడు, ఆలయ దాత (రిటైర్డ్ పీటీ) జగ్గారి సుధాకర్ రెడ్డి,విజయలక్ష్మి తల్లిదండ్రుల పేరుతో ఈ దేవాలయాన్ని నిర్మించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,
“దేవాలయ నిర్మాణం మహాపుణ్య కార్యం. బంగారు మైసమ్మ తల్లి కృపతో ఈ సేవ చేయగలిగినందుకు అపారమైన ఆనందం, ఆధ్యాత్మిక సంతృప్తి కలిగింది” అని తెలిపారు.గురువారం రోజున వేద పండితులు శ్రీ,శ్రీ కుమారస్వామి (కర్నూలు జిల్లా) అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,హోమాలు, ఆర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారోృగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దర్శనంతో పులకించిపోయారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా,అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా జరిగింది. అదేవిధంగా గ్రామ మహిళలకు అమ్మవారి కుంకుమ, పసుపు, గాజులు, కుంకుమ ఆభరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ,“బంగారు మైసమ్మ తల్లి కటాక్షంతో గ్రామంలో శాంతి, సుఖసంతోషాలు వెల్లివిరియాలి. ముఖ్యంగా రైతులపై అమ్మవారి ప్రత్యేక కృప ఉండి పాడి పంటలు బాగా పండాలి, గ్రామం సుభిక్షంగా ఉండాలి” అని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో గురువారం పురస్కరించుకొని భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవతకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే బంగారు మైసమ్మ సన్నిధిలో త్వరలోనే జమ్ములమ్మ గుడి నూతన నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు సుధాకర్ రెడ్డి తెలిపారు. తొలి వార్షిక మహోత్సవం (మొదటి హార్షిక) భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జగ్గారి విజయలక్ష్మి, సుధాకర్ రెడ్డి, కౌశిక్, కృష్ణకాంత్ రెడ్డి,బిజెపి నాయకులు జగ్గారి.శ్రీధర్ రెడ్డి భగవంత్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, జగ్గారి శ్రీకాంత్ రెడ్డి, హనుమంతరావు, వెంకటేశ్వర్ రావు, చుక్కారావు, రిటైర్డ్ టీచర్ అప్పగారి నరసింహా రెడ్డి, కల్వరాల ప్రభాకర్ రెడ్డి,కొత్తకోట వనపర్తి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, మహబూబ్‌నగర్ కార్పొరేటర్ వినయ్



చంద్రశేఖర్,అడ్వకేట్ చంద్రశేఖర్, రిటైర్డ్ ఎమ్మార్వో అజయ్ కుమార్ రెడ్డితో పాటు మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

మల్దకల్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి డివిజన్): వనపర్తి ప్రిన్సిపల్ సబ్ కోర్టు జడ్జి కళా అర్చన గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు



పూర్ణకుంభ స్వాగతం పనికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి,స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు,తదితరులు ఉన్నారు.

# ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**– భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ఉత్సవాల పిలుపు – భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**

**హసన్‌పర్తి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** దేశంలో వీరోచిత విప్లవాల చరిత్రను కలిగి, అనేక త్యాగాలు చేసి, నిర్బంధాలు, జైళ్ల, రాజద్రోహ కేసులను ఎదుర్కొంటూ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. ప్రజాస్వామిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కుల సాధనలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి, జయగిరి, అనంతసాగర్ గ్రామాల్లో గురువారం సిపిఐ శత వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎర్రజెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, జనవరి 18న ఖమ్మంలో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ఉత్సవాల బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు దేశ నలుమూలల నుంచి ఐదు లక్షల మంది హాజ



రవుతారని, నలభై ఐదు దేశాల నుంచి కమ్యూనిస్టు నాయకులు, లౌకిక వామపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని విమర్శించిన వారిపై దేశద్రోహ ముద్ర వేస్తూ కేంద్ర పాలకులు అప్రకటిత అత్యవసర పరిస్థితిని అమలు చేస్తున్నారని ఆరోపించారు. సిపిఐ వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్రను నెమరు వేసుకుంటూ, భవిష్యత్ ఉద్యమాలకు దిశానిర్దేశం చేసే వేదికగా జనవరి 18న జరిగే బహిరంగ సభ నిలవనుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయూ జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి, హనుమకొండ జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి, జయగిరి గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం చంద్రమౌళి, మడిపల్లి గ్రామ శాఖ కార్యదర్శి జక్కుల అశోక్, సాంబరాజు, అనంతసాగర్ శాఖ కార్యదర్శి గిన్నారపు రాజు, సీనియర్ నాయకులు నాంపల్లి లక్ష్మయ్య, నేదునూరి రామచందర్, దుస్సా వెంకటేశ్వర్లు, ముద్రబోయిన రాజు, పూరి రాము, బుర్ర వెంకటేశ్, గౌడ్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మన్నా చర్చిలు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు



**రాయపర్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని మన్న చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దేశాల మేరకు మన్నా చర్చి ప్రార్థనలలో క్రిస్టమస్ సందర్భంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందని అన్నారు. విశ్వమానవాళికి ప్రేమ, కరుణ పంచిన క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రిస్టియన్ సోదరులు గౌరవంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ పండుగ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రేకుల షెడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, చర్చి ఫాస్టర్ నిల్సన్,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, మండల పార్టీ ముఖ్య



నాయకులు ఐత కుమార్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఐత రవి, గారే విష్ణు, పిరని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న అటల్ బీహార్ వాజ్పేయి 101వ జయంతి వేడుకలు

**నర్సంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి జన్మదినాన్ని పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గ కార్యాలయం లో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించిన నర్సంపేట పట్టణ, అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భారతదేశ మాజీ ప్రధాని, మన దేశ పౌరుషాన్ని , పరాక్రమాన్ని పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోధాత్తుడు...పోక్రాన్ అణుపరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు.సుపరిపాలనకు నిలువెత్తు రూపం మన భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికీ ఘన నివాళులు అర్పిస్తూ. అటల్ బిహారీ వాజ్పేయి కేవలం భారతదేశ మాజీ ప్రధాని మాత్రమే కాకుండా, భారత రాజకీయాలకు మార్గదర్శకుడైన యుగపురుషుడని అన్నారు. దేశ సమగ్రత, జాతీయ ఐక్యత, సుశాసనమే లక్ష్యంగా పనిచేసిన ఆయన



నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా గౌరవం పొందిందని పేర్కొన్నారు."భారత్ ఏ భూభాగపు ముక్క కాదు, జీవంతమైన మహాసభ్యత" అనే అటల్ జీ భావజాలం నేటి తరాలకు దిక్సూచి అని తెలిపారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన అటల్ జీ ఆశయాలు, విలువలు యువత ఆచరించాల్సిన ఆదర్శమని, ఆయన చూపిన బాటలోనే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బిజెపి నిరంతరం కృషి చేస్తుందని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు కూనమళ్ళ పృధ్వీరాజ్, ,కుంభం కోమల్ రెడ్డిశీలం సత్యనారాయణ, మాల్యాల సాంబమూర్తి, దుగ్యల సమ్మయ్య,నూనె రంజిత్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, గంగిడి మహేందర్ రెడ్డి,నియోజకవర్గ యువ మోర్చా మాజీ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శులు చేను నరేష్, మాస్ శివ, ముత్యాల శ్రీనివాస్, కోశాధికారి ఘౌటం నిశాంత్, కందికొండ ప్రభాకర్,అబ్బారబోయిన రాజు, యువ మోర్చా జిల్లా నాయకులు చిలువేరు అన్వేష్,కుసుమ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలు : ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలని,అవి ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన విలువలను బోధిస్తాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావు పేట మండలం తిమ్మరాయిని పాడు,జోజిపేట నారాయణ తండా, చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రేమ, క్షమ,సేవ, త్యాగం వంటి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. క్రిస్మస్ పండుగ మానవాళికి ఆశ, ఆనందం, పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు.అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొని,ప్రజల సుఖసంతోషాలు,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు యేసుక్రీస్తు జన్మ మహత్యాన్ని,ఆయన బోధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నరేందర్, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్, నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్, వీరారెడ్డి, మొగిలి వెంకట్రెడ్డి, బండి హరీష్, మంద యాకయ్య, శీను, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోకానికి వెలుగులు నింపడానికి యేసు వచ్చాడు - పాస్టర్ సురేష్



**మహాముత్తారం, డిసెంబర్ 25 ప్రజాజ్యోతి :** ప్రపంచ మానవాళిని ప్రేమించి వాళ్ళ జీవితంలో వెలుగులు నింపడానికి యేసు క్రీస్తు లోకానికి వచ్చాడని పాస్టర్ సురేష్ అన్నారు.గురువారం గారేపల్లిలోని రివైవ్ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పంతకని సడవలి హాజరై క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ యేసు ప్రభు చూపిన ప్రేమ శాంతి మార్గంలో నడవాలని సూచించారు.సర్వ మానవాళి పాపాలు తీసివేయ్యానికి యేసు ప్రభు వచ్చాడని అన్నారు.క్రైస్తవ పెద్దలు నాయకుల కోసం ప్రజల కోసం దేశం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒక్కరూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వెంకటస్వామి అనిల్ ఎల్లన్న రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిలీవర్స్ ఈస్టన్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు





**రాయపర్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో బిలీవర్స్ ఈస్టన్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలు రెవ. ఫాదర్. బి. జోసెఫ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ స్వప్న సంతోష్ ఉప సర్పంచ్ చిప్ప శ్రీను మిగితా వార్డ్ మెంబర్లు మరియు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య గారు, దేవాదాయ శాఖ చైర్మన్ అంబటి కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కందికట్ల విజయ మాదిగ మరియు సంఘపెద్దలు యవనస్థులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి పథకానికి మహాత్మ గాంధీ పేరును తొలగింపును వెనక్కి తీసుకోవాలి

**– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి**



**వర్ధన్నపేట డిసెంబర్ 25, (ప్రజా జ్యోతి) :** జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించే చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని 2005 వ సంవత్సరంలో యూపీఏ ప్రభుత్వంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజల కోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 25 సంవత్సరాల నుండి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో 100 రోజుల కరువు పనిని ఇప్పుడున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కుట్ర పొంది మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి విబి జి రామ్ జీ పథకాన్ని పార్లమెంటులో చట్టాన్ని తీసుకువచ్చి బిల్లు ఆమోదించడం జరిగిందని. గత 25 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం 90% నిధులతో గ్రామీణ వ్యవసాయ కూలీలకు ఎంతో గాను ఉపయోగపడే ఉపాధిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ చట్టంలో 60% నిధుల కేంద్రం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కొత్త చట్టాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి భారం వేస్తుందని తెలిపారు. వెంటనే పాత పథకాన్ని అమలులోకి తీసుకురావాలని కొత్తగా తీసుకువచ్చిన వీబి జి రామ్ జి పథకాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీని చంపిన నాతురం గాడ్సే ముద్దు పేరు రామ్ జీ అని జాతీయ ఉపాధి పథకానికి గాడ్సే పేరును పెట్టడం చాలా సిగ్గుచేటని, భారతదేశానికి చీకటి రోజు అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ఏ ఒక్క కొత్త పథకాన్ని ప్రారంభించకపోగా ఉన్న పథకాలకు పేర్లు మార్చి ఏదో సాధించామని గొప్పలు చెప్పుకోవడం సబబు కాదు అని అన్నారు. పాత చట్టాన్ని అమలు తీసుకొచ్చేంత వరకు ఇండియా కూటమి పార్టీలు దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట క్రిస్మస్ పండుగ సందర్భంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘం అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్తంకుమార్ తల్లిదండ్రులతో పాటు వారి కుటుంబ సభ్యులంతా శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య శ్రీనివాస్ ,నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, వాణిజ సెల్ అధ్యక్షులు గంధం నరేందర్ గుప్తా, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండం రతన్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి పట్టణ కార్యదర్శి రమేష్ గౌడ్ పట్టణ కమిటీ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు





**హసన్‌పర్తి,డిసెంబర్-25(ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసు ప్రభువు ఆజ్ఞ లేకుండా ఈ పండుగ రోజున ఈ చర్చికి రావడం సాధ్యం కాదని పేర్కొన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన యేసుక్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రశంసనీయమన్నారు. యేసు బోధించిన ప్రేమ, కరుణ, సహనం, మానవత్వం మనందరికీ మార్గదర్శకమని తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాలు, దేవుని కృపతో ఎమ్మెల్యేగా ఎన్నికై రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్నానని చెప్పారు. ఏసు ప్రభువు ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. చివరగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ మరోసారి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దైవజనులు, దైవసేవకులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం-ఒకరి మృతి



**హసన్‌పర్తి,డిసెంబర్-25(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం అనంతసాగర్ క్రాస్ రోడ్డు వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చింతలపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల విద్యాసాగర్ మృతి చెందాడు. హనుమకొండకు పాల ప్యాకెట్లను సరఫరా చేసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన పెట్రోలు ట్యాంకరు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యాసాగర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంతో రోడ్డుపై చిందర వందరగా పడిన పాలలో రక్తం కలిసిపోవడంతో హృదయ విదారక దృశ్యం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టిఆర్‌పి మండల యూత్ అధ్యక్షుడుగా సాయికుమార్



**శాయంపేట డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ శాయంపేట మండల యూత్ అధ్యక్షుడుగా సాయికుమార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బత్తినీ వెంకటేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ కులస్తులు స్వచ్ఛందంగా పార్టీలోకి చేరినట్టు తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 2025 సంవత్సరంలో ఏర్పడిన ప్రాంతీయ పార్టీ అని అన్నారు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ రిజర్వేషన్లు రాజాధికారం సాధన ధ్యేయంగా ఈ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బగ్గి రాజు, హన్మకొండ జిల్లా కార్యదర్శి చిలుక గోపి,రాజేందర్, అబ్దుల్, శేషికుమార్, గణేష్, నాగసాయి,జగదీష్,బాలకృష్ణ, అశ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి




**రాయపర్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం శివారులోని గుబ్బడి తండాలో బీటి రోడ్డు పనులను గారే సహేంద్ర బిక్షపతి గురువారం టెంకాయలను కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని గ్రామాన్ని అని రంగాలలో అభివృద్ధి శాఖ నడిపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్ వార్డు సభ్యులు గారె కల్యాణి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ కుంట రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్, ఎస్ టి సెల్ అధ్యక్షులు గుగులోతు నరేందర్, హుస్సేన్ నాయక్, తిరుపతి, నర్సింహా, శంకర్, బాలాజీ, వీరన్న, మోహన్, గౌస్ ఖాన్, చెగొండ ప్రశాంత్, బక్కతట్ల శేఖర్ తండావాసులు, కారోబార్ మల్లయ్య, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్న చర్చిలో రేకుల షెడ్డును ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** విశ్వమానవాళికి ప్రేమ, కరుణ పంచిన క్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రిస్టియన్ సోదరులు గౌరవంగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ పండుగ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రేకుల షెడ్డును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, క్రైస్తవ సోదర, సోదరీ మణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి. క్రైస్తవ సహోదరులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయిని యువత ఆదర్శంగా తీసుకోవాలి



**చిట్యాల(ప్రజా జ్యోతి) డిసెంబర్ 25 :** మండల కేంద్రంలో అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి 101వ జయంతి ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభు త్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న అటల్ బిహార్ వాజ్పేయి జీవితం యువతకు మార్గదర్శకమని, దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రాజకీయాల్లో విలువలు, నిజాయితీ, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మహానేత వాజ్పేయి అని పేర్కొన్నారు. దేశ సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వాజ్పేయి ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. చదువు దేశభక్తి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నర్సయ్య మండల మొగిలి గజనాల రవీందర్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య గుండసురేష్ అశోక్ చారి రాయిని శ్రీనివాస్ రాజేందర్ ఐలయ్య మహేష్ వార్డు సభ్యులు మైదం శ్రావ్య, శ్రీకాంత్, వేల్పుల లక్ష్మీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంలో అటల్ బీహారీ వాజపేయి జయంతి వేడుకలు

**వాజపేయి సేవలు చిరస్మరణీయం – గుండాలలో ఘన నివాళులు**

**అటల్ ఆశయాలే దేశానికి మార్గదర్శకం – గుండాలలో బీజేపీ నేతల నివాళి**

గుండాల, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి): గుండాల మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల



అధ్యక్షులు పింగళి విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో అటల్ బీహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చెడ నాగయ్య, మండల ఉపాధ్యక్షులు వెంపటి సురేష్, మండల జనరల్ సెక్రటరీ కప్పరి నాగిరెడ్డి, మండల ట్రెజరర్ నర్సింగోజు పరమేశ్వరి, మండల నాయకులు గొల్లపల్లి స్వామి, ప్రభాస్ రాజు, సోమచారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు అటల్ బీహారీ వాజపేయి దేశ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# భారాస గెలుపుతో మొక్కు చెల్లించుకున్న యువ నాయకుడు

మునగాల డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): మునగాల మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన భారాస యువ నాయకుడు



కాపర్తి మాణికంఠ కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారాస అభ్యర్థి ఆరె సురేందర్ రెడ్డి విజయం సాధించడంతో గ్రామంలోని దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరె సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆరె చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువత సభ్యులు పాల్గొన్నారు.

# ఎలోహీమ్ మినిస్ట్రీస్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రీస్తు దీవెనలు అందరికీ కలగాలి: బ్రదర్ చింతా భాస్కర్

కోదాడ టౌన్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి): లోకకల్యాణం కోసం జన్మించిన యేసుక్రీస్తు ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఎలోహీమ్ మినిస్ట్రీస్ చర్చ్ నిర్వాహకులు బ్రదర్ చింతా భాస్కర్ అన్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని గురువారం కోదాడ అనంతగిరి రోడ్డులోని చర్చిలో బుధవారం ప్రత్యేక






వేడుకలు జరిగాయి. తెల్లవారుజాము నుంచే క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి చర్చికి చేరుకుని దైవారాధనలో పాలుపంచుకున్నారు. బ్రదర్ భాస్కర్ కేక్ కట్ చేసి పండుగ సందేశాన్ని ఇచ్చారు. క్రీస్తు ప్రేమ సందేశం ప్రపంచమంతా విస్తరించాలని, ఆయన దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంత్యక్రియల కొరకు ఆర్ధిక సహాయం

నాంపల్లి, డిసెంబర్,25(ప్రజా జ్యోతి): మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన నల్లపు సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఏడుదొడ్ల



బ్రదర్స్ మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గ్రామానికి చేరుకొని సత్తయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మనోధైర్యం కల్పించారు. అనంతరం అంత్యక్రియల కొరకు రూ.పది వేల ఆర్ధిక సహాయం అందించారు.వీరితో పాటు వార్డు సభ్యులు నల్లపు వెంకటేశ్వర్లు, జంపాల జంగయ్య, మాజీ ఎంపీటీసీ బెక్కం రమేష్, మాజీ ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య, మాజీ వార్డు మెంబర్ గడ్డి పుల్లయ్య, మరగోని యాదయ్య, తిరుమణి లింగయ్య, బెక్కం జంగయ్య, నల్లపు మల్లయ్య, నల్లపు చిన్న మల్లయ్య, గడ్డి జంగయ్య తదితరులు ఉన్నారు.

# నాడు తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమాల బాట

## నేడు గ్రామాభివృద్ధి కోసం సర్పంచిగా ప్రలోభాలకు లొంగని ఓటర్లు.. మార్పు కోరిన ప్రజలు

చింతపల్లి డిసెంబర్ 25(ప్రజాజ్యోతి) నాటి నుండి నేటివరకు ప్రజల బాగుకోసమే ప్రయత్నం.తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఎంతమంది ఎన్నో ప్రయత్నాలు చేశారు.తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది అమరులైతే,,ఎంతమంది జైల్లపాలయ్యారు.అలాంటి ఉద్యమాల బాటలో నడిచిన వ్యక్తే ఈ రోజు గ్రామ సర్పంచిగా గెలిచాడు.ఉన్నత విద్యానభ్యసించి కూడా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలనే దృక్పథంతో ముద్దం మల్లేష్ గౌడ్ స్థానిక ఎన్నికల్లో నిలిచాడు.స్థానికి ఎన్నికల్లో గెలుపు మాదే అంటూ కొందరు ప్రవర్తించిన విధానం ఆశ్చర్యం కలిగించింది.తొడలు కొట్టిన వారే ఫలితాల తర్వాత కనుమరుగయ్యారు.ఇక వివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన వారు ఈ నెల 22న ప్రమాణ స్వీకారం చేశారు.ఇందులోనే భాగంగా మోగులమల్లెపల్లి గ్రామానికి చెందిన ముద్దం మల్లేష్ గౌడ్ ఉన్నత చదువులు చదువుతూ తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో



కోదండరాం,విమలక్క తదితర ఉద్యమ నాయకులతో కలిసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు.నాటి ఉద్యమాల ఫలితమే నేడు గ్రామ అభివృద్ధి కోసం సర్పంచిగా పోటీ చేయడానికి దారితీసింది.పట్నమూల ఉన్నా ఆలోచన గ్రామం వైపే ఉంటుందని తెలిపారు.ఎలాగైనా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన దృఢంగా కలిగింది. ప్రజల బాగోగులు తెలుసుకోని పెద్దల ఆలోచన ప్రకారం స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేశాడు.స్థానికి ఎన్నికల్లో మూడు సార్లు గెలుపొందిన ప్రత్యర్థిపై ఘనవిజయం సాధించాడు.ఓటర్లు మాత్రం



నిజమైన తీర్పు ఇచ్చారని ప్రజలను కొనియాడారు.ప్రజలు మందు,మాంసం,డబ్బులకు లొంగలేదని గ్రామ అభివృద్ధి కోసం మార్పు కోరారని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము కాకుండా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. తనపైనమ్మకంతో ఓట్లువేసి గెలిచిన మోగులమల్లెపల్లి గ్రామ ప్రజలకు,వార్డు సభ్యులకు,ఉపసర్పంచికి కృతజ్ఞతలు తెలిపారు.నిత్యం గ్రామంలో ఉండి గ్రామ సమస్యలు పరిష్కారం చేస్తాని,ఇంకేమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని మోగులమల్లెపల్లి సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ ప్రజలను కోరారు. మోగులమల్లెపల్లి గ్రామంలో గ్రంధాలయ ఏర్పాటుకు తన సహాయకరం ఉంటుంది తెలంగాణ గ్రంధాలయల చైర్మన్ మహమ్మద్ సిరాజ్ తెలిపారు.ఈ నెల 22న సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గ్రామంలో యువత చేడుమార్గం ఎంచుకోకుండా పుస్తకాలు చదివితే ఆలోచనలో మార్పు వస్తుందని తెలిపారు.చేడు వెసనాలకు అలవాటు పడకుండా ఉండేందుకు ఈ గ్రంధాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.సర్పంచి ముద్దం మల్లేష్ సమక్షంలోనే గ్రంధాలయం ఏర్పటు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# ప్రేమ, కరుణే క్రీస్తు సందేశం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ టౌన్,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి): లోక రక్షకుడు యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించు



కొని కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యా నిలయంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీస్తు చూపిన శాంతి, ప్రేమ మార్గాలు విశ్వవ్యాప్తమని, మానవాళి ఐక్యతకు అవే దిక్సూచి అని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే సేవా దృక్పథాన్ని, క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రైస్తవ విద్యా సంస్థలు సమాజానికి అందిస్తున్న విద్యా సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ చైర్మన్ ఎర్నేని బాబు సుపీరియర్ సిస్టర్ నక్షత్రం, హెడ్మాస్టర్ ఆన్ జ్యోతి,రోస్ మేరీ, స్టెల్లా శౌరీలు, విజయ స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గుండాల మండల కేంద్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గుండాల, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి): గుండాల మండల కేంద్రంలోని విశ్వవాణి చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్





వెంకటేష్ మాట్లాడుతూ క్రీస్తు జన్మదినం ప్రాముఖ్యతను వివరిస్తూ సంఘ సభ్యులకు, గ్రామస్థులకు ఆశీర్వాద వచనాలను ప్రసంగించారు.క్రీస్తు సందేశం ప్రేమ, శాంతి, సహనం మరియు మానవ సేవకు మార్గదర్శకమని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు ధార. సతీష్, నీదిన్, జాయ్ సి, అనిల్, రమేష్, భాస్కర్, అబ్రహం, లక్ష్మణ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**యేసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, త్యాగం, సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయి**

**డిసెంబర్ నెల తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని నింపిన నెల**

**డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన చేసిన రోజు.....తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నది**

**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న.....రెండేళ్లుగా క్రమంగా గాడిన పెడుతున్నాం**

**యేసు ప్రభువు కృపతో ప్రజలు అంతా ఆనందంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని ప్రార్థిస్తున్న**

**నల్లగొండ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

నల్గొండ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని నల్లగొండ



పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లోనీ పురాతన సేయింటినరీ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న మంత్రి,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పురాతన సేయింటినరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో వేలాది మందితో కలిసి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యేసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, త్యాగం, సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయన్నారు.

మిషనరీలు, హాస్పిటల్స్ సేవా భావంలో క్రైస్తవులు ముందుంటారన్నారు. యేసు బోధనలు శాంతిని,ప్రేమను కోరుకునే విధంగా ఉంటాయని, శత్రువును సైతం క్షమించే గుణం కలిగి ఉండాలనే ఆయన బోధనలు ప్రపంచ మానవాళికి ఆచరణీయం అన్నారు. డిసెంబర్ నెల అంటే తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని నింపిన నెల అని, డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన చేసిన రోజు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు ఒకే రోజు కావడం మన అదృష్టమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం అధికారం





లోకి వచ్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం లాంటి మానవీయ కోణంలో పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న ముఖ్యమంత్రి, మంత్రులం సమష్టిగా పనిచేస్తూ రాష్ట్రాన్ని రెండేళ్లుగా క్రమంగా గాడిన పెడుతున్నామని అన్నారు. యేసు ప్రభువు కృపతో ప్రజలు అంతా ఆనందంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామ యువత ఆర్థిక సహాయం

ఆత్మకూర్ ఎం డిసెంబర్ 25(ప్రజా జ్యోతి) కామునిగూడెం గ్రామానికి చెందిన నోముల అయిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి గ్రామ యువకులు, గ్రామ పెద్దలు మరియు దాతల సహకారంతో రూ.47,000 నగదు ఆర్థిక



సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ, గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. గ్రామ పెద్దలు యువత సేవాభావాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో పెద్దలు బీసు చందర్, పంజాల నర్సయ్య, లోడి మధు భిక్షపతి రాములు సూరయ్య రవి శ్రీశైలం శ్రీహరి, ఆనంద్ తదితర యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ గా కీర్తి యలమంచయ్యగౌడ్

పెన్ పహాడ్ మండలం డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో గత వంద సంవత్సరాలుగా భక్తుల కోర్కెలు తీర్చే శ్రీలక్ష్మీ



తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర మహోత్సవం సందర్భంగా బి ఆర్ యస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో భాగంగా కీర్తి యలమంచయ్య గౌడ్ ను శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవాలయం కమిటీ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరేడ్డి సీతారాం రెడ్డి. మాజీ ఎంపిటిసి జూలకంటి వెంకట్ రెడ్డి. పిఏసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి .దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి.బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జూలకంటి శ్రీనివాస్ రెడ్డి.సిపిఎం జిల్లా నాయకులు మడ్డి అంజిబాబు గౌడ్.నలబోలు లింగారెడ్డి.నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు గుడుపూరి అనిత వీరబ్రహ్మం. గుడుపూరి మహేశ్వరి శోభన్ బాబు. కొండమీది పిచ్చయ్య. కొండమీది వెంకన్న.పరెడ్డి లక్ష్మి సైదిరెడ్డి. జాల సక్కుబాయమ్మ గోపయ్య. బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సహకారంతో దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండమీది వెంకన్న. మాజీ ఎంపీటీసీ గొల్లగోపుల వీరమ్మ గురవయ్య. బిఆర్ఎస్ పార్టీ



మాజీ గ్రామశాఖ అధ్యక్షులు సొంటి శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కార్యదర్శి సభ్యులు చేర్యాల శ oక ర్. జూల క oటి రాజశేఖర్ రెడ్డి. వేణు రెడ్డి, జూల క oటి గోపిరెడ్డి.మాజీ వార్డు సభ్యులు దేశగాని సతీష్.పరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కొండమీది గోపి ఆర్.ఎం.పి. ఆవుల అమృతం.ఆవుల కనకయ్య. నూకల శ్రీనివాస్ రెడ్డి,జూలకంటి సుధాకర్ రెడ్డి. మునగలేటి వెంకటేష్. కొండమీది సుధాకర్. కొండమీది సోమయ్య మోదుగు చిన్న వెంకటరెడ్డి. మోదుగు నరేందర్ రెడ్డి,మోదుగు రమణారెడ్డి. వెన్న జాన్ రెడ్డి . సంనకరమద్ది జాన్ రెడ్డి. నలబోలు ప్రభాకర్ రెడ్డి. నలబోలు శ్రీపాల్ రెడ్డి.చలసాని రాజేష్.పొదిల వీరయ్య.సురభి పాండు. మారోజు శ్రీనివాస చారి, దేశగాని శ్రీరాములు,దేశగాని శ్రీనివాస్. గుర్రం లక్ష్మారెడ్డి. వెన్న (పాల )గోపి రెడ్డి.పొదిల చిన్న వీరయ్య. గుడిపూడి సంతోష్. బెల్లంకొండ నరేష్.సురభి అనిల్.కీర్తి శ్రీనివాస్. పందుల మధు. తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థనలు...సందడిలో క్రిస్మస్ సంబరాలు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): మండలంలో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని గిల్గాల్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కిన్స్లీ, తిమోతి, డేవిడ్, తిమోతి పాల్గొన్నారు. అలాగే రాజు శాలెం రాజ్, డి. సురేందర్రెడ్డి, సంతోష్ తదితరులు హాజరయ్యారు. బాపిస్ట్ ప్రార్థనా మందిరంలో పాస్టర్ జాకబ్రాజ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, యెహోవా అగ్ని ప్రార్థన మందిరంలో పాస్టర్ జాషువా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. మండలంలోని జూలూరు గ్రామంలోని అగాపే ప్రార్థన మందిరంలో పాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య, ఉప సర్పంచ్ దాసరి నరసింహ, జెల్లా వెంకటేష్ పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



## పదవిలోకి వచ్చిందే మూడు రోజులు... సమస్యపై పడింది ఉపసర్పంచ్ ముద్ర!

### డ్రైనేజ్ మరమ్మతులతో సిరికొండలో శోభన్ 'యాక్షన్ స్టార్ట్'

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 25 (ప్రజా జ్యోతి)
సిరికొండ గ్రామంలో నూతనంగా ఉపసర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన గ్యామ శోభన్ ప్రజా సమస్యల పరిష్కారంలో వేగంగా అడుగులు వేస్తున్నారు. పదవి బాధ్యతలు స్వీకరించిన






మూడవ రోజే గురువారం సిరికొండ అంగడి నుంచి గడ్కోల్‌కు వెళ్లే బైపాస్ రోడ్డులో దెబ్బతిన్న డ్రైనేజ్ పైప్‌లైన్‌ను తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు.
చాలా రోజులుగా డ్రైనేజ్ సమస్యతో ఈ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల సమయంలో నీరు నిలిచిపోవడం, దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని గుర్తించిన ఉపసర్పంచ్ శోభన్ వెంటనే స్పందించి అధికారులతో సమన్వయం చేసుకొని మరమ్మతు పనులు చేపట్టించారు. మూడవ రోజే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో గ్రామస్తుల్లో హర్షం వ్యక్తమైంది. ప్రజా సమస్యలపై ఇలాగే చొరవ చూపితే సిరికొండ గ్రామం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ శోభన్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## నీటి ఎద్దడిని తీర్చిన సర్పంచ్

రెంజల్, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో నీటి ఎద్దడిని తీర్చడానికి సర్పంచ్




సుహాసిని నితిన్ ఎస్సీ కాలనీలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుహాసిని నితిన్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్సీ కాలనీలో ప్రచారానికి వెళ్ళినప్పుడు కాలనీవాసులు తమ కాలనీలో త్రాగు నిరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు గాను తమని సర్పంచ్గా గెలిపిస్తే తప్పనిసరిగా కాలనీలో బోరు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం కాలనీలో బోరు వేయించడం జరిగిందని తెలియజేశారు. అందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ సువాసిని నితిన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏకార్ పాషా, వార్డు మెంబర్లు,కాలానివాసులు గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులపై ఆగ్రహం

### కమ్మర్‌పల్లి లో బంగ్లాదేశ్ దిష్టిబొమ్మ దగ్ధం

కమ్మర్ పల్లి డిసెంబర్ 25, ప్రజా జ్యోతి.
కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణకాండకు నిరసనగా



గురువారం బంగ్లాదేశ్ దిష్టిబొమ్మను కమ్మర్ పల్లి జాతీయ రహదారిపై దగ్ధం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు అమానుషమని ఖండించారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా హిందువులపై దాడులు జరిగితే తీవ్రంగా నిరసన తెలుపుతామని, అంతర్జాతీయ సమాజం స్పందించి హిందువులకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధితులకు న్యాయం చేయాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి, విశ్వహిందూ పరిషత్ నాయకులు దొంతుల రమణయ్య,ఉట్నూరు రాజశేఖర్,భోగ రామస్వామి,పోల్కం నవీన్,గుండోజి ప్రభాకర్, చింత నాగరాజు,ఆమెటి నరేందర్,రఘు,నవీన్ గౌడ్, గుండోజి రామదాసు, తీగల రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్లూర్ గ్రామంలో మేకలకు గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

కమ్మర్ పల్లి డిసెంబర్ 24, ప్రజా జ్యోతి:
కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో గురువారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టాల నివారణ మందుల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శైలేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్



రాజశేఖర్ రావు మాట్లాడుతూ,గొర్రెలు మరియు మేకలకు సకాలంలో నట్టాల నివారణ మందులు వేయించుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని,రైతులు తప్పని సరిగా ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో,314 గొర్రెలకు,2784 మేకలకు నట్టాల నివారణ మందులు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,పశు వైద్య సిబ్బంది ప్రవీణ్ రెడ్డి,ఎల్ఎస్ఏ స్వరన్,గోపాలమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సిరికొండ మండలంలో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

### భక్తిశ్రద్ధలతో ఏసుప్రభు జన్మదిన వేడుకలు

నిజామాబాదు రూరల్: డిసెంబర్, 25 (ప్రజా జ్యోతి)



సిరికొండ మండలంలో క్రిస్మస్ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. మండలంలోని వివిధ చర్చిల్లో వృద్ధులు, పిల్లలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఏసుప్రభు జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. చర్చిలు విద్యుత్ దీపాలు, పూల అలంకరణలతో శోభిల్లాయి. ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, సందేశాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా చర్చిల్లో ఏసుప్రభు జన్మదిన కేక్‌ను కట్ చేసి, మిఠాయిలు పంచుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు యేసు వేషధారణలో ఆకట్టుకోగా, భక్తులు పరస్పరం ప్రేమ, సౌహార్ద సందేశాలను పంచుకున్నారు. ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి. అనంతరం పాస్టర్ దేవదాస్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం వెనుక ఉన్న దైవీయ ఉద్దేశాన్ని విశ్వాసులకు వివరించారు. మరియా పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా మారి కుమారుని కని, అతనికి దేవుని



ఆజ్ఞ ప్రకారం "యేసు" అనే పేరు పెట్టారని తెలిపారు. యేసు క్రీస్తు జననం మానవాళి పాప విమోచన కోసం జరిగిందని, ప్రేమ, క్షమ, త్యాగమే ఆయన బోధనల సారమని పాస్టర్ దేవదాస్ పేర్కొన్నారు. ప్రభు యేసు బోధనలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణీయమని, శాంతి, సత్యం, సేవాభావంతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. యేసు సందేశం సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు, విశ్వాసులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించారు.

## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే భూపతి రెడ్డి సందడి

### ముబారక్ నగర్ జీసస్ లవ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

### క్రిస్టియన్ మైనార్టీలకు ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 25 (ప్రజాజ్యోతి):
నిజామాబాద్ రూరల్ మండలం ముబారక్ నగర్‌లోని జీసస్ లవ్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీ మణులతో కలిసి పండుగ ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొని, అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు జన్మదినాన్ని సూచించే ఈ పవిత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు తినిపిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనార్టీలకు పెద్దపీట వేస్తోందని అన్నారు. క్రిస్మస్ వేడుకల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.21 కోట్ల నిధులు కేటాయించిందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని చర్చిలకు కలర్ లైటింగ్ ఏర్పాట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేశామని గుర్తు చేశారు. అలాగే చర్చ్ ఫాదర్ ప్రతినిధులు రోడ్డు అవసరమని కోరగానే వెంటనే స్పందించి రోడ్డు పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. కాంగ్రెస్




ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీగా అన్ని మతాలు, అన్ని కులాలను సమానంగా చూస్తుందని భూపతి రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం క్రిస్టియన్ సమాజాన్ని ఎంతగా ఆదరిస్తుందో, అదే విధంగా కాంగ్రెస్ పార్టీకి కూడా వారి ఆశీర్వాదం అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పె గంగారెడ్డి, మైనార్టీ శాఖ చైర్మన్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, చర్చ్ ఫాదర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు

## బోధన్ లో వాజపేయికి ఘన నివాళులు

బోధన్ డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)
భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారీ వాజపేయి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం




ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వాజపేయి చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్ మాట్లాడుతూ అటల్ బీహారీ వాజ్ పేయి దేశాభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేశారని అన్నారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా పల్లెలకు రవాణా సౌకర్యాలు కల్పించి గ్రామీణాభివృద్ధికి బాటలు వేసిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. అలాగే పొక్రాన్ అణుపరీక్షల ద్వారా భారత్ సత్తాను ప్రపంచానికి చాటిన ధీశాలిగా, కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం వీరత్వాన్ని ప్రపంచానికి తెలియజేసిన నాయకుడిగా వాజపేయి నిలిచారని అన్నారు. భారతదేశ ప్రజలు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామచందర్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్



మాసిని వినోద్, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, మాజీ కౌన్సిలర్ గౌడుగు ధర్మపురి, పట్టణ ప్రధాన కార్యదర్శులు మీర్జాపురం అరవింద్, రాజులదేవి పవన్ కుమార్, సీనియర్ నాయకులు కందికట్ల వాసు, పెరక వెంకటేష్, గుంత గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు గాదె సందీప్, కార్యదర్శి గంగుల శ్రీకాంత్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఏనుగంటి గౌతం గౌడ్, దళిత మోర్చా అధ్యక్షుడు కలికోట కృష్ణతో పాటు మల్లారం దత్తు, కిరణ్, శ్రీను, రాజు, కల్యాణ్, విజయ్, అనీల్, ప్రసాద్, వెంకట్, ప్రవీణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన పోచారం శ్రీనివాసరెడ్డి, కాసుల బాలరాజు

బాన్సువాడ ఆర్ సి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)
క్రిస్మస్ పండుగ సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని సిఎస్ఐ (CSI) చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, యేసు ప్రభువు జన్మ మానవాళికి శాంతి, ప్రేమ, క్షమ, త్యాగం అనే గొప్ప విలువలను అందించిందని పేర్కొన్నారు. యేసు ప్రభువు కేవలం ఒక మతానికి మాత్రమే కాకుండా, సర్వ మానవాళికి దారి చూపిన మహానుభావుడని తెలిపారు. యేసు ప్రభువు చూపిన ప్రేమ మార్గం, సేవా భావం, బలహీనుల పట్ల కరుణ, అణగారిన వర్గాల పట్ల సమానత్వం నేటి సమాజానికి అత్యంత అవసరమని వారు అన్నారు. ద్వేషాన్ని ప్రేమతో, అశాంతిని శాంతితో, అంధకారాన్ని వెలుగుతో జయించాలనే సందేశాన్ని యేసు ప్రభువు ప్రపంచానికి అందించారని గుర్తు చేశారు. ప్రజలంతా కుల, మత, వర్గ భేదాలను పక్కనపెట్టి పరస్పరం సోదరభావంతో జీవించాలని, పేదలకు సహాయం చేయడం, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం ద్వారా యేసు ప్రభువు బోధలను ఆచరణలో పెట్టాలని సూచించారు. క్రిస్మస్ పండుగ ప్రతి ఇంటికి ఆనందం, ఆశ, నమ్మకాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, చర్చి పెద్దలు, క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.



## విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి

ఇంద్రవెల్లి, డిసెంబర్ 25,(ప్రజాజ్యోతి న్యూస్ ):
లావుడియా రాజు ( 33) అనే వ్యక్తి విద్యుత్ ఘాతంతో మృతి చెందిన



సంఘటన మండల కేంద్రంలోని వెంగల్పాడు గ్రామంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇంట్లో ఉన్న ఫ్యాన్ ఆఫ్ చేయడానికి వెళ్ళగా విద్యుత్ షాక్ గురై పడిపోయారు. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సందీప్ తెలిపారు.

## గాంధారిలో అటల్ బిహారి వాజపేయి జయంతి వేడుకలు

గాంధారి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజపేయి గారి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ వేడుకల్లో గాంధారి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు







పాల్గొని అటల్ బిహారి వాజపేయి దేశ అభివృద్ధికి అందించిన సేవలను స్మరించారు. ఆయన దేశానికి ఆదర్శ నాయకుడని, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహానుభావుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాయిబాబా, హుస్సేన్, ప్రభాకర్, సుధాకర్, రామ్ సింగ్, తిప్పారం తండా ఉప సర్పంచ్ మంజ గోపాల్, తిమ్మాపూర్ ఉప సర్పంచ్ సంజీవులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతా కార్యక్రమానికి నాంది పలికారు.

## గ్రామాల్లో ప్రజలకు సేవ చేయాలి

★ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రాంరెడ్డి

ఎల్లారెడ్డి, డిసెంబర్ –25 (ప్రజా జ్యోతి)
గ్రామాల్లో ప్రజలకు సేవ చేయాలి ప్రజలు ఎంతో నమ్మకంతో గ్రామాభివృద్ధి కోసం గెలిపించిన నూతన సర్పంచులు నిరంతరం గ్రామాల్లో అందుబాటులో




ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని సోమిర్యాగడి తాండ సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్ నాయక్ కృతజ్ఞత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కురుమ సాయిబాబా హాజరయ్యారు. అనంతరం సోమిర్యాగడి తాండ సర్పంచ్ వివిధ గ్రామాల సర్పంచులు నూతనంగా గెలుపొందడంతో కలువగా వారిని సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అభివృద్ధికి సర్పంచ్ ల బాధ్యత కీలకమని బాధ్యతాయుతంగా పనులు చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఉంటుందని నూతన పాలకవర్గం కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గ్రామాల ప్రజలకు సేవ చేసే అవకాశం దేవుడు ఇచ్చిన గొప్ప వరమని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కురుమ సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయడంతో పాటు నిరంతరం ప్రజల మధ్య ఉండడం వారి ద్వారా సమస్యలు వెలుగులోకి వస్తాయని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయాలన్నారు. సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన నూతన సర్పంచులకు సోమిర్యాగడి తాండ సర్పంచ్ ప్రియాంక గణేష్ నాయక్ మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ కు భూమి పూజ

- ఎంపీ రఘునందన్ రావు నిధులతో ఓపెన్ జిమ్
- ఎంపీ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా
- ఓపెన్ జిమ్ కు భూమి పూజ చేసిన సర్పంచ్ కొండా విఠోబా

v

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడమే లక్ష్యంగా, గ్రామ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తానని గ్రామ సర్పంచ్ కొండ విఠోబా అన్నారు. గురువారం రోజున దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో ఎంపీ నిధులతో ఓపెన్ జిమ్ నిర్మాణానికి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ కొండా విఠోబా భూమి పూజ నిర్వహించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలో ఉన్న యువత ఓపెన్ జిమ్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో జరిగే ప్రతి అభివృద్ధికి పార్టీలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి ఐక్యమత్యంతో సహకరించాలని వారు కోరారు. ఇప్పటినుండి గ్రామంలో ప్రజలకు కావలసిన అవసరాలను తీర్చే బాధ్యత మనందరి పైన ఉందని అందరం కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సర్పంచ్ సూచించారు. గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు గ్రామ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అధికారులు ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సరిదే రవళి- భాను , వార్డు మెంబర్లు పొన్నాల యాదగిరి, సిద్దుల కుమార్, కొట్టే స్రవంతి - రమేష్ ,క్రాంతి ,బరిగే చిన్న రాజు ,బూర శ్రీధర్ , జగదీష్ ,నిమ్మ స్వప్న- శ్రీకాంత్ ,శెట్టి పద్మ - రాజు,సంగెపు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఆహ్వాన పత్రిక అందజేత

- ఈనెల 30న వైకుంఠ ద్వార దర్శనం
- భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలి
- దుబ్బాక బాలాజీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చింతరాజు

దుబ్బాక డిసెంబర్ 25( ప్రజా జ్యోతి )
కలియుగ దైవమైన ఆ వెంకటేశ్వర స్వామి వైకుంఠ ద్వారా దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని దుబ్బాక బాలాజీ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చింతరాజు అన్నారు.





గురువారం రోజున తొగుట గ్రామంలో స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యంరెడ్డి , సతీమణి చెరుకు విజయలక్ష్మి కి ఈనెల 30న దుబ్బాకలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకోవాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా చింతరాజు మాట్లాడుతూ.... ఒకప్పుడు వైకుంఠ ముక్కోటి ఏకాదశి దర్శనానికి భక్తులు తిరుపతి వెళ్లి అనేక రకాలుగా చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని అన్నారు. అలాంటి భక్తుల కోసం దుబ్బాకలో బాలాజీ ఆలయం నిర్మించడం జరిగిందని గత కొన్ని సంవత్సరాలుగా వైకుంఠ దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం జరుగుతుందన్నారు. ఈనెల 30న ముక్కోటి వైకుంఠ ఏకాదశి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఉశయ్య గారి రాజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల దేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు బొమ్మెర నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# వాజ్ పేయి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి

మిరుదొడ్డి, డిసెంబర్ 25, ( ప్రజా జ్యోతి ) :
వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో వాజ్‌పేయి విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. కవిగా, వక్తగా, సమర్థవంతమైన పరిపాలకుడిగా దేశానికి సేవలందించిన మహానుభావుడు వాజ్‌పేయి అని కొనియాడారు. ఆయన హయాంలో దేశాభివృద్ధి, జాతీయ సమైక్యతకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. ప్రత్యర్థులను కూడా గౌరవించిన రాజకీయ సంస్కృతి వాజ్‌పేయి ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే బీజేపీ నాయకులు, కార్యకర్తల ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు , సర్పంచ్ అమర్, అందే సర్పంచ్ యాదగిరి, పార్టీ నాయకులు కానుగంటి శ్రీనివాస్, దేవరాజు, స్వామి, కనుకయ్య, రమేష్, కృష్ణ, చంద్రకుమార్, యాదగిరి, నందు, కర్ణాకర్,యాదగిరి, స్వామి, రాములు తో పాటు బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

దౌల్తాబాద్, డిసెంబర్ 25 : ( ప్రజా జ్యోతి )
మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు.







గురువారం మండల పరిధిలోని ఇందుప్రియల్ దొమ్మాట దౌల్తాబాద్ సూరంపల్లి తోపాటు మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా బేతేస్తా ప్రేయర్ చర్చిలో క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి,తిర్మలాపూర్ సర్పంచ్ బండారు లాలు హాజరై క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, త్యాగం, శాంతి వంటి విలువలను సమాజానికి బోధిస్తుందని అన్నారు. అన్ని మతాలు సౌభ్రాతృత్వం, సామరస్యం నేర్పుతాయని, పండుగలు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.చర్చి పాస్టర్ అబ్రహాం, బ్రదర్ డేవిడ్ లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, దయ, సేవా భావాన్ని ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో ఆచరించాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో యేసు రత్నం , జక్కరియా, రాజు, శేఖర్ రెపోలియా,ఆత్మ కమిటీ డైరెక్టర్ సూరంపల్లి ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లలిత కృష్ణ, గణేష్ పంచమి,జనగామ మల్లారెడ్డి,పంచమి రామస్వామి పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మనస్మృతి పత్రాలు దగ్ధం

## - కొల్గూర్ మైసయ్య డిబిఎఫ్ జిల్లా నాయకులు రాంపల్లి సతీష్

రాయపోల్ , డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):-
ఆర్థిక, రాజకీయ, సమానత్వంలో విభేదాలు



సృష్టించి సమాజంలో అంటరానితనం అణిచివేత పాటిస్తూ మనిషిని మనిషిగా చూడని నిచ్చెన మెట్ల వ్యవస్థ విధానాలను ఎండగట్టి దళిత,బహుజనులు వెనకబాటుకు కారణమైన మనుస్మృతినీ దగ్ధం చేయాల్సిందే నని డిబిఎఫ్ జిల్లా నాయకులు కొల్గూర్ మైసయ్య, రాంపల్లి సతీష్ అన్నారు.
గురువారం రాయపోల్ మండల మండల కేంద్రంలోని, దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామంలో దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో మనస్మృతి పత్రాలను దగ్ధం చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో వర్ణవ్యవస్థను పటిష్టం చేసి,ఎన్నో అమానీయ ఆచారాలను భారతీయ సమాజం మీద రుద్దిన మనుస్మృతి అనే అధర్మశాస్త్రం.దానిపట్ల నిరసన భావంతోనే బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 డిసెంబరు 25 వ తేదిన నేటి ముంబాయి నగరానా బౌద్ధభిక్షుల సమక్షంలో బహిరంగంగా తగుల బెట్టారు.అప్పటి నుంచి దళితులు,నవ్య బౌద్ధులు,అంబేద్కరైట్లు ఆ రోజును మనుస్మృతి దహన్ దివాస్ గా పాటిస్తూ డిసెంబర్ 25 రోజున ప్రతి సంవత్సరం మనుస్మృతి ప్రతిని తగలబెట్టడంజరుగుతుందన్నారు.ఈ మనుస్మృతి ప్రకారం స్త్రీలకు సమానత్వం లేదు,అంటరానితనం, రెండు గ్లాసుల విదానం,ఆలయ ప్రవేశ నిరాకరణ ఇట్లా సమాజంలోని ప్రతి సాంఘీక సమస్యకు కారణం మనుధర్మ శాస్త్రం కనుక దీనిని మనుషుల మస్తిష్కంల నుండి తొలగించుకొని కంప్యూటర్ యుగంలో పోటీ ప్రపంచంలో రాటుదెలలని యువతకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు బాలకృష్ణ,రాజు,జోగు నర్సింలు, సాయిలు, నర్సింలు ,సంతోష,రమేష్ ,రాజు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్రిస్తాన్‌లో నీటి సమస్యకు పరిష్కారం-సొంత నిధులతో బోరు

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్, వార్డు సభ్యుడు మహమ్మద్ హుస్సేన్

వెల్దుర్తి ప్రజాజ్యోతి డిసెంబర్ 25:
వెల్దుర్తి పట్టణంలోని ముస్లిం ఖబ్రాస్తాన్‌లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ వెల్దుర్తి ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్ కుమార్, 14వ వార్డు సభ్యుడు కటికే మహమ్మద్ హుస్సేన్ గురువారం తమ సొంత నిధులతో బోరు వేయించారు. ప్రజా సేవే లక్ష్యంగా, మతభేదాలకు అతీతంగా చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ప్రశంసలు అందుకుంటోంది. ఖబ్రాస్తాన్‌కు వచ్చే ప్రజలకు నీటి కొరత ఎదురుకాకుండా ముందడుగు వేయడమే ఉద్దేశంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా బాధ్యతను గుర్తించి, ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా స్వయంగా ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు శాకారం శ్రీనివాస్ గౌడ్, వసంత, నర్సింలు,



కొమురయ్య, రంగమ్మ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, రమేష్ చందర్, రాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

# కరుణామయుని కోవెలలో కిక్కిరిసిన జనం

- మెదక్ చర్చికి పోటెత్తిన క్రైస్తవులు
- విద్యుత్ దీపాలతో చర్చిల అలంకరణ
- కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న క్రిస్టియన్స్
- తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి
- జిల్లాల్లోని చర్చిల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం

మెదక్ ( ప్రజాజ్యోతి ) డిసెంబర్ 25:
క్రిస్మస్ వేడుకలు జిల్లా వ్యాప్తంగా గురువారం తెల్లవారు జామున ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా చర్చ్ లను విద్యుత్





దీపాలతో అలంకరించారు. క్రీస్తుస్తుతి గీతాల ఆలాపనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రఖ్యాత మెదక్ కేథడ్రాల్ చర్చిలో తెల్లవారు జామున 4:30 గంటలకు మొదటి ఆరాధన తో క్రిస్మస్ వేడుకలు మొదలయ్యాయి. అనావాయితీ ప్రకారం శిలువను ఊరేగింపుగా తీసుకువచ్చి చర్చ్ లోని ప్రధాన వేదికపై ప్రతిష్టించారు. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండి యా (సీ ఎస్ ఐ) మోడరేటర్, మెదక్ డయాసిస్ లో ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ రుబెన్ మార్క్ చీఫ్ గెస్ట్ గా హాజరై భక్తులకు దేవుని వాక్యాన్ని వినిపించారు. తెల్లవారు జామునే పెద్ద సంఖ్యలో భక్తులు చర్చుకు తరలివచ్చి అతి ముఖ్యమైనదిగా భావించే మొదటి ఆరాధన లో పాల్గొన్నారు. సీ ఎస్ ఐ మెదక్ డయాసిస్ పరిధిలోని 13 జిల్లాల నుంచి తరలి వచ్చిన భక్తులు చర్చ్ లో ఏసు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే పశువుల పాకను దర్శించుకొని గురువుల దీవెనలు అందుకున్నారు. చర్చ్ ముందున్న శిలువ వద్ద కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు, మాజీ ఎమ్మెల్యే లు మైనం పల్లి హన్మంత్ రావు, పద్మ దేవేందర్ రెడ్డి లు క్రిస్మస్ కేకు కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రెవరెండ్ ప్రెస్ బిటర్ ప్రముఖు లందరికి ఆశీస్సులు అందించారు.





# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కొండపాక 24( ప్రజా జ్యోతి):- వెలికట్ట గ్రామానికి చెందిన వెలికట్ట గ్రామ పంచాయితీ సిబ్బంది గోషిక యాదగిరి తండ్రి గోషిక నర్సయ్య శుక్రవారం ఉదయం మృతిచెందారు. ఈ




విషయం తెలుసుకున్న వెలికట్ట గ్రామ సర్పంచ్ బుర్గుల మానస సురేందర్ రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, తనవంతుగా రూ.5,000/- నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ అమ్ముల పర్శరాములు, వార్డు సభ్యులు బాబు, కావ్యరవి, శ్రావణి రాజు, బాస్కర్, వజ్రమని రాజు తదితరులు పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# సర్పంచ్ ల ఫోరం కమిటీని అభినందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

నంగునూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)
నంగునూర్ మండలం నూతనంగా ఏర్పాటు అయిన సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సంతోష్



రెడ్డి ఆధ్వర్యంలో ఫోరం కమిటీ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారిని కలిశారు ఈ సందర్భంగా వారిని అభినందించారు.. గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ లు కలసి కట్టుగా పని చేయాలనీ చెప్పారు.. నూతన కార్యవర్గం ఐక్యత తో ఉండాలన్నారు.

# అభివృద్ధి ప్రజా సేవే లక్ష్యం గా పని చేయాలి

## సిద్దిపేట అర్బన్ మండలం సర్పంచ్ ల ఫోరం ఏకగ్రీవం కమిటీని సన్మానించిన హరీష్ రావు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 25 (ప్రజాజ్యోతి):-
సిద్దిపేట అర్బన్ మండలం సర్పంచ్ ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా గురువారం నూతన సర్పంచ్ ల ఫోరం కార్యవర్గాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అభినందించారు. గ్రామ అభివృద్ధి ప్రజా సేవ లక్ష్యం గా నూతన సర్పంచ్ లు కృషి చేయాలని అన్నారు. అధ్యక్షులుగా పూల బాలకృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా స్రవంతి



ప్రశాంత్ గౌడ్ (ఎన్సాన్ పల్లి ),వెంకట్ (సర్పంచ్ తడకపల్లి ), ప్రధాన కార్యదర్శి గా చింతల శ్రీనివాస్ ( సర్పంచ్ మిట్టపల్లి ), కోశాధికారి గా మౌనిక నరేందర్ రెడ్డి ( సర్పంచ్ కిష్టాసాగర్ ) కార్యదర్శిలు జక్కుల శ్రీలత శ్రీనివాస్ ( సర్పంచ్ బక్రి చెప్యాల ) నర్సింహా రెడ్డి (సర్పంచ్ నాంచారు పల్లి ) సలహాదారులుగా అమ్ముల వెంకట్ (సర్పంచ్ పొన్నాల ) ప్రచార కార్యదర్శిగా అందె శంకర్ ( సర్పంచ్ బొగ్గులోని బండ ), కార్యవర్గ సభ్యులుగా బొల్లు లక్ష్మి మల్లేశం ( వెల్కటూర్ ), పన్యాల అర్చన శ్రీనివాస్ రెడ్డి ( సర్పంచ్ మందపల్లి )లను ఎన్నుకున్నారు.

# బిఆర్ఎస్ లో పలువురు చేరికలు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 25 (ప్రజాజ్యోతి):-
సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన బీజేపీకి చెందిన నాయకులు బిసివై పార్టీ కి చెందిన రంజిత్ తో పాటు పలువురు నాయకులు, తడకపల్లి గ్రామ ఉపసర్పంచ్





నరేందర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో గురువారం బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నమని , రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు.. కలసి కట్టుగా ఐక్యత గా ఉండండి అభివృద్ధి చేసే బాధ్యత నాదని అన్నారు.

# బక్కి వెంకటయ్యకు అంబేద్కర్ యువజన సంఘం సన్మానం

## ★కోహిర్ మండల్ సమస్యలపై దృష్టి

జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి వచ్చిన బక్కి వెంకటయ్యను అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్మెడ అనిల్ కుమార్, జిల్లా సభ్యుడు నాగేష్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా చెల్మెడ అనిల్ కుమార్ మండలంలోని పలు గ్రామాల మౌలిక సమస్యలను బక్కి వెంకటయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బక్కి వెంకటయ్య అంబేద్కర్ యువజన సంఘానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి ముదిరాజ్ సర్పంచుల సన్మానానికి పోస్టర్ ఆవిష్కరణ

- డిసెంబర్ 30న రవీంద్రభారతిలో ఘన కార్యక్రమం
- వికారాబాద్ జిల్లా సర్పంచులు, ఉపసర్పంచులందరూ హాజరుకావాలని పిలుపు



**పరిగి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సమన్వయ కమిటీ నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ముదిరాజుల సర్పంచులు, ఉపసర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం పరిగి పట్టణంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 30వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటల నుంచి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి వికారాబాద్ జిల్లాలోని ముదిరాజ్ సర్పంచులు, ఉపసర్పంచులు అందరూ హాజరై సన్మానాన్ని స్వీకరించాలని నాయకులు కోరారు. ఈ రాష్ట్ర స్థాయి కార్యక్రమం తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అధ్యక్షతన జరగనుంది. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే ఇతర ముదిరాజ్ ప్రముఖులు పాల్గొని సర్పంచులు, ఉపసర్పంచులను సత్కరించనున్నారు. కావున వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల గ్రామపంచాయతీలలో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులు, ఉపసర్పంచులు ఈ రాష్ట్ర స్థాయి సన్మాన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసు ముదిరాజ్, గౌరవాధ్యక్షులు దోమ రామచంద్రయ్య ముదిరాజ్, అధ్యక్షులు రామస్వామి ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, పరిగి మునిసిపల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దోమ శ్రీశైలం ముదిరాజ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పర్మమోని బాబు ముదిరాజ్, ముకుంద శేఖర్ ముదిరాజ్, జనార్ధన్ ముదిరాజ్, చెట్టు కింది నందు ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, తేజ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నజరేత్ ప్రేయర్ హాల్ ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- లోక రక్షకుడి జన్మ ప్రపంచానికే శాంతి సందేశం
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి







**తాండూరు డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణ శివారులో గల నజరేతుప్రేయర్ హాల్ (చర్చి)లో జరిగిన క్రిస్మస్ వేడుకలలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి వేడుకలలో భాగంగా భారీ స్టార్ విద్యుత్ కాంతులతో ఆకాశంలో తారల అమార్చడం ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. అలాగే యేసుక్రీస్తు జననాన్ని తెలిపే విధంగా ఓ చిన్న పాటి పశువుల పాక, జ్ఞానులు, గొర్రెల కాపారులు వంటి అలంకరణ అద్భుతమైన సన్నివేశం క్రైస్తవులను ఆకర్షించే విధంగా దర్శనం ఇచ్చింది. ఇలా ఏర్పాటు చేసిన ప్రత్యేకతలను చూసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలు అక్కడి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం భారత రాజ్యాంగం సూచించిన విదంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగలలో క్రిస్మస్ పండగ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. చర్చి సంఘ పెద్దలు ఏర్పాటు చేసిన చీరలు, దుప్పట్లు వితంతువులు, వృద్ధులు, పేద ప్రజలకు ముఖ్య అతిథుల ద్వారా అందజేసినట్లు రాజీవ్ గృహకల్ప లోని నజరేత్ ప్రేయర్ హాల్ పాస్టర్ రేవ కే అశోక్ కుమార్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు

- మేరీ మేరీ హ్యాపీ మేరీ నినాదాలతో మారుమ్రోగిన చర్చిలు
- ప్రత్యేక ప్రార్థనలు భక్తి కీర్తనల మధ్య కేక్ కటింగ్ చేసిన
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం అంతారం మెథడిస్ట్ చర్చి, పట్టణంలోని మార్వాడి బజార్లో గల మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లో ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడి నిర్వాహకులు, సంఘ పెద్దలు ఏర్పాటుచేసిన కేకును కట్ చేయించి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని క్రైస్తవులందరికీ ఏసుక్రీస్తు ప్రభువు జన్మదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు అంటూ చెప్పారు. ప్రభుత్వం అన్ని పండుగల మాదిరిగానే క్రిస్మస్ పండుగను కూడా అధికారికంగా నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. పండుగలను ప్రశాంతమైన వాతావరణ మధ్య శాంతియుతంగా జరుపుకోవడం కూడా అందరి బాధ్యత అన్నారు. కుల మతాలకు అతీతంగా పాల్గొని పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరానికి కేవలం ఐదు రోజుల ముందు జరుపుకునే ఈ పండుగ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. మరో ఐదు రోజులలో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టడం అందరూ కూడా ఆరోగ్యవంతంగా ఉంటూ మంచి మనసు కలిగి ఉండాలని కోరారు. ఈ వేడుకలలో చర్చిలకు చెందిన పాస్టర్లు సెంట్రల్ చర్చి డిఎస్ జనార్ధన్, అంతారం చర్చి పాస్టర్ భాస్కర్, అంతారం సర్పంచు జంగని లక్ష్మి, ఉప సర్పంచ్ వడ్డే రవి, పలువురు వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిధులు స్థానిక క్రైస్తవులు గ్రామస్తులు ఉన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరం

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





**బోయిన్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జయంతిని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. వాజ్‌పేయీ 101వ జయంతి సందర్భంగా కంటోన్మెంట్ జేబీఎస్ పార్క్‌లోని ఆయన విగ్రహానికి గవర్నర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎంపీ ఈటెల రాజేందర్ తదితర ప్రముఖులు హాజరై వాజ్‌పేయీకి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, భారతదేశ అభివృద్ధిలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన స్ఫూర్తి ప్రదాతగా వాజ్‌పేయీ నిలిచారని పేర్కొన్నారు. గొప్ప దార్శనికత, దూరదృష్టి, ఆదర్శవంతమైన నాయకత్వంతో దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. గ్రామీణ సడక్ యోజన, సర్వ శిక్ష అభియాన్, మొబైల్ ఫోన్ల విప్లవానికి బాటలు వేసిన విధానాల్లో వాజ్‌పేయీ చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరంలో మరిన్ని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ కొంతం దీపిక, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, పిట్ల నాగేష్, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 25 ప్రజాజ్యోతి :** హయత్ నగర్ లోని వినాయక నగర్ నందు వున్న బాప్టిస్ట్ చర్చి నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా ఎల్.బి. నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి క్రిస్మస్ వేడుకలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని,ఆ యేసు క్రీస్తు కృప ప్రజలందరిపై ఉండాలని, ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే పలువురు మహిళలకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరుపున క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సీని యర్ మహిళా నాయకురాలు మల్లీశ్వరి రెడ్డి,డివిజన్ మహిళ అధ్యక్షురాలు కోస నం ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, గుత్తా. లక్ష్మారెడ్డి, కె.కె.ఎల్.గౌడ్, అనిల్, రుద్ర యాదగిరి, చర్చి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, దైవ సేవకులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో నల్లోల్ల రాజేందర్ జన్మదిన వేడుకలు

- రాజేంద్రకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్ మెంబర్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నల్లోల్ల రాజేందర్ జన్మదిన వేడుకలు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ నల్లోల్ల రాజేందర్‌కు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా నల్లోల్ల రాజేందర్ సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. నల్లోల్ల రాజేందర్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని ప్రజల మధ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నల్లోల్ల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పాత తాండూరులోని మణికంఠ ఆశ్రమంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- ప్రత్యేక పూజలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి
- స్వాములకు అన్నదాన ప్రసాదం అందజేస్తున్న అదృశ్యం





**తాండూరు డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా పాత తాండూరులో గల మణి కంఠ ఆశ్రమంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి మహాపడి పూజా మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ పూజ కార్యక్ర మానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామికీ ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థా ప్రసాదం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్వాములకు అన్నదాన ప్రసాదాన్ని అందజేసి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొని అవకాశం రావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అయ్యప్ప స్వాములు బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

# మోమిన్ పేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







**మోమిన్ పేట డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో క్రిస్టమస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోమిన్ పేటలోని సాలెం చర్చిలో ముఖ్యఅతిథిగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్; స్టేట్ యూనియన్ సర్వే ల్యాండ్ స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షద్రక్ సుధాకర్ పాల్గొని క్రిస్టమస్ వేడుకలను జరుపుకున్నారు. సంఘ కాపరులైన శైలేస్, విజయ్ కుమార్, పద్మారావుతో కలిసి ముందుగా కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమా, శాంతి, ఐక్యత భావాలను బలపరుస్తాయన్నారు. ఏసుక్రీస్తు జన్మించిన శుభ సందర్భంగా అందరికీ శాంతి సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. పలు చర్చల్లో క్రిస్మస్ ఉత్సాహాలను ఆధ్యాత్మిక వాతావరణంలో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్కేపల్లిలో అనారోగ్యానికి గురి అయి ఆవు మృతి



నవ తెలంగాణ మోమిన్ పేట్

**మోమిన్ పేట్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** మోమిన్పేట్ మండలం లో ఎన్కేపల్లి గ్రామానికి చెందిన పడేలా బందెయ్య ఆవు అనారోగ్యానికి గురి అయింది గమనించిన ఆవు యజమాని పశువుల ఆసుపత్రి సిబ్బందికి సమాచారం ఇచ్చాడు విషయం తెలుసుకున్న సిబ్బంది ఆవును పరీక్షించడానికి వచ్చేలోపే మృతి చెందింది , ఆవు యజమాని కన్నీరుపెట్టుకున్నాడు ఆవు విలువ సుమారు 60 వేలు ఉంటుందని తెలిపారు ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు

# అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం నియోజకవర్గం పరిధిలోని న్యూ బోయిన్‌పల్లి హనుమాన్ కో-ఆపరేటివ్ సొసైటీ అయ్యప్ప స్వామి దేవాలయం, మడ్‌ఫోర్డ్ తుల్కంతమ్మన్ దేవాలయాలలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు భక్తులతో ఘనంగా సాగాయి.ఈ పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, బల్వంత్ రెడ్డి, గణేష్ టెంపుల్ ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరత్, మధు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కమిటీ సభ్యులు, క్రీడాకారులు





**బోయిన్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్‌లోని శ్రీ పాండురంగ విఠలేశ్వర వేంకటాద్రి స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు గురువారం పికెట్‌లోని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవాలయంలో త్వరలో నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకి అందజేశారు. అదేవిధంగా సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో బాక్సింగ్ రింగ్, షెడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ బాక్సింగ్ కోచ్‌తో పాటు విద్యార్థులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ సంబంధిత అధికారులతో మాట్లాడి బాక్సింగ్ శిక్షణకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు ప్రతినిధులు వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే కి అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన శేఖల్ల సర్పంచ్, ఉప సర్పంచ్.

బుగ్గారం డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): బుగ్గారం మండలంలోని శేఖల్ల గ్రామంలో రాజకీయంగా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ పర్శ రమేష్, ఉప సర్పంచ్ నార్ల బుచ్చయ్యతో పాటు సుమారు 50 మంది బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ



అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతోనే నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని మంత్రి పేర్కొన్నారు. శేఖల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, శేఖల్ల గ్రామ శాఖ అధ్యక్షులు గాలిపెల్లి వెంకన్న, వార్డ్ మెంబర్లు నంది అంజలి, వెంకట్రామ్, పర్శ గంగారాం, ఠాగూర్ ప్రశాంత్, అర్జున్, సాయి శ్యామ్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాదినేని కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

బుగ్గారం డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): బుగ్గారం మండలం గోపులాపూర్ వాస్తవ్యులు మాజీ ఎంపీపీ, సింగిల్ విండో చైర్మన్, జడ్పీటీసీ సభ్యులు భాదినేని రాజేందర్ తండ్రి భాదినేని రాజమల్లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం మాజీ మంత్రి కొప్పుల



ఈశ్వర్ పరామర్శించారు. ఈ సందర్భంగా భాదినేని రాజేందర్ తో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి, రాజమల్లు గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ పరామర్శలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంగుల అశోక్ తో పాటుగా స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దావా వసంత సురేష్ ని కలిసిన తాటిపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు

జగిత్యాల రూరల్, డిసెంబర్ 25, గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలో వార్డు సభ్యులుగా గెలిచిన బొలిశెట్టి రాజేష్ చెప్యాల రాజు కుమార్ బోనగిరి దివ్య, ప్రత్యూష. జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ని మర్యాదపూర్వకంగా కలవగా వారిని శాలువాతో సత్కరించి



శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాడేం శంకర్ ఎల్లా రాజన్న శ్రీకాంత్ దినేష్ శంకర్ అస్గర్ ఖాన్ నరేష్ గణేష్ రాజేందర్ లక్ష్మీనరసయ్య హరీష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

కథలాపూర్, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలను మండల బిజెపి శాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాజ్‌పేయి జయంతిని గుడ్ గవర్నెన్స్ డేగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. వాజపేయి జనసంఘ్ కార్యకర్తగా,స్వయసేవకునిగా,ఉత్తమ పార్లమెంటేరియన్ గా,



ప్రధానిగా దేశానికి, బీజేపీ కి చేసిన సేవలను కొనియాడారు. ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత,నాయకులు ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, కంటే సత్యనారాయణ,సర్పంచ్ మల్యాల రమేష్, సత్యం, ప్రతాప్, శ్రీనివాస్, మహేష్, లింగం,మహేష్, కిషోర్ తదితరులు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 25,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా లోని పలు చర్చిలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పిల్లలు పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు క్రిస్మస్ సంబరాలు ఆకట్టుకు న్నాయి. క్రిస్మస్ కేక్ కట్ చేస్తూ ఆనందం పంచుకున్న కుటుంబాలు, స్నేహితులు, సహోద్యోగులు ఈ పండుగకు ప్రత్యేకతను తెచ్చారు. ప్రేమ, శాంతి సందేశం క్రిస్మస్ పండుగ ప్రపంచానికి అలం కరణ సామగ్రితో కళకళలాడాయి. షాపింగ్ మాల్స్, బజార్లలో జనసంద్రం చోటు చేసుకుంది. ప్రతీ ఏటా వలే ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైన ఆఫర్లు వినియోగ దారులను ఆకర్షించాయి. సాంతా





లో సాంట వింతలు, ప్రేమ సందేశాలు వినిపించారు జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు మెరుస్తూ కొనసాగాయి ఈ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు అలంకరించిన క్రిస్మస్ చెట్లు, రంగురంగుల దీపాలు, బహుమతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పిల్లల కోసం సాంతాక్లాజ్ పాత్రలో వేషధారణ చేసి ఉల్లాసంగా బహుమతులు పంచిన దృశ్యాలు ప్రేమ,శాంతి, సౌభ్రాతృత్వం అనే విలువలపై దృష్టిసారించే సందేశం అందిస్తుంది అని చెప్పారు. పేదలు, అనాథలు, వృద్ధుల హాస్టళ్లలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానవతా దృక్పథం వెలుగొందింది అని పేర్కొన్నారు. యువత సంఘసేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.
మా ర్కెట్లలో సందడి క్రిస్మస్పండుగకు మార్కెట్లు కొత్తదుస్తులు, బహుమతులు, క్లాజ్– పిల్లల మిత్రుడు క్రిస్మస్ పండుగలో సాంతా క్లాజ్ పాత్ర ఎంతో ప్రత్యేకమైనది. పిల్లల కోసం వినూత్నమైన బహుమతులతో వచ్చిన సాంతా, వారికి ఆనందాన్ని అందిస్తూ క్రిస్మస్ ను మరింత ప్రత్యేకంగా మారింది ఈ క్రిస్మస్ అందరికీ శాంతి, ప్రేమ, సంతోషాలను అందించా లనే ఆకాంక్షతో సాగే ఈ వేడుకలు, మానవసంబంధాలను మరింత బలపరిచే పండుగగా నిలుచింది.

## సుల్తానాబాద్‌లో అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా

సుల్తానాబాద్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. వాజ్‌పేయి జీవితాంతం దేశ సౌభాగ్యం, అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల కోసం అంకితభావంతో పనిచేసిన మహానేత అని వారు కొనియాడారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా దేశహితమే లక్ష్యంగా రాజకీయాలు చేసిన నాయకుడు వాజ్‌పేయి ని గుర్తు చేశారు. దేశంలో కనెక్టివిటీ పెంపునకు జాతీయ రహదారుల నిర్మాణానికి పునాది వేసిన దూరదృష్టి గల నేత వాజ్‌పేయి గారని తెలిపారు. స్వరa చతురుజీ ప్రాజెక్టు ద్వారా ఢిల్లీ–ముంబై– చెన్నై–కోల్కతాలను అనుసంధానించి, భారత మౌలిక వసతుల చరిత్రలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రహదారులే ఆర్థిక ప్రగతికి జీవనాడులని నమ్మిన నాయకుడు ఆయనేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం సంవాదంతో వర్ధిల్లుతుందని, వివాదంతో కాదని నమ్మిన రాజనీతిజ్ఞుడు వాజ్‌పేయి



గారని, రాజకీయాలను అధికార సాధనంగా కాకుండా సేవా యజ్ఞంగా భావించిన మహోన్నత నేత అని వక్తలు ప్రశంసించారు. నాడు వాజ్‌పేయి వేసిన అభివృద్ధి పునాదులు నేడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్‌మాల, గతి శక్తి వంటి పథకాల రూపంలో దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, కార్యదర్శి వేగోలపు శ్రీనివాస్ గౌడ్, సామాజిక నాయకులు ఎగోలపు సదయ్య గౌడ్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాటూరి లత, పట్టణ ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, ఎనగందుల సతీష్, ఎలవేని తిరుపతి, భూసారపు సంపత్, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, బుర్ర సతీష్ గౌడ్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు శ్రీగిరి సుధాకర్, ఎల్లంకి రాజు, వల్స సాయికిరణ్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పల్లా అపర సురేష్ దంపతులు

సుల్తానాబాద్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణానికి చెందిన పెద్దపెల్లి




జిల్లా ఆర్యవైశ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు పల్లా అపరa %--%సురేష్ దంపతులు గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కార్యాలయంలో చైర్మన్ కల్వ సుజాతను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కల్వ సుజాతను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ద్వారా సమాజానికి మరింత మేలు చేకూర్చే అంశాలపై ఇరువురు చర్చించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పల్లా అపరa పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని చైర్మన్ కల్వ సుజాత ఈ సందర్భంగా సూచించారు.

## గ్రామాలలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

### పార్టీలో చేరిన పలువురు నేతలు గ్రామంలో నూతన ఉత్సాహం

సుల్తానాబాద్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీకి ఆదరణ రోజు రోజుకు పెరుగుతోంది. గ్రామానికి చెందిన బండి శిరీష%--%రమేష్‌తో పాటు పోతనవేణ చంద్రయ్య, అంజయ్య, బండి శంకర్, బండి రాజు, బండి రమేష్, సది, వెంకటేష్ తో పాటు మహిళలు యువకులు బీజేపీలో చేరడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి నాయకత్వంలో బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి బుధవారం బీజేపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ%ాా% దేవునిపల్లి గ్రామంలో బీజేపీ పట్టు మరింత బలపడుతోందని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజా



సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో కొనసాగిన వీరంతా బీజేపీ సిద్ధాంతాలు, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు.

## బ్యాటరీల దొంగతనాలు చేసిన ఇద్దరి అరెస్ట్, 10 బ్యాటరీల రికవరీ

చొప్పదండి, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం భూపాలపట్నం కి చెందిన గోగులకొండ మహేష్, తిమ్మాపూర్ మండలం నల్గొండ గ్రామానికి చెందిన నిషాని నరేష్ లు కలిసి చొప్పదండి మండలంలో పలు వాహనాల బ్యాటరీలు దొంగలించడానికీ ప్రయత్నం చేస్తుండగా వారిని పట్టుకొని కేస్ నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ రెడ్డి గురువారం తెలిపారు. మహేష్ గతంలో జల్సాలకు అలవాటు పడి ,దొంగ తనాలు చేసి జైలుకి వెళ్ళివచ్చాడు. కరీంనగర్ లో పరిచయం అయిన అతని స్నేహితుని బావ నరేష్ కు డబ్బులు అవసరం ఉంది అని మహేష్ తో అనగా తన స్కూటీ తీసుకొని వస్తే డబ్బులు ఇస్తా అని చెప్పగా నరేష్ తన స్కూటీ తీసుకోని రాగా బుధవారం రాత్రి ఇద్దరు కలిసి ముందుగాగుమ్లాపూర్,కాట్నపల్లి,ఆర్నకొండ గ్రామాల్లో 5 బ్యాటరీలు దొంగిలించి వాటిని చొప్పదండి పట్టణం లోని స్క్రాప్




షాప్ యజమాని అనుమాండ్ల మల్లేశం కి విక్రయించారు. భూపాలపట్నం రోడ్డు పక్కన నిలిపిన రెండు లారీ ల్లో 5 బ్యాటరీలు దొంగలించడానికీ ప్రయత్నించగా వారిని లారీ డ్రైవర్ లు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. వారిని విచారించగా ముందుగా దొంగలించిన 5 బ్యాటరీలు స్క్రాప్ షాపు యజమానికి విక్రయించామని చెప్పారు. మొత్తం 10 బ్యాటరీలు రికవరీ చేసి కేసులు నమోదు చేసి దొంగలను అరెస్ట్ చేసామని ఎస్ఐ నరేష్ రెడ్డి వివరించారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

### - సర్పంచ్ ముదాం రవి

కథలాపూర్, డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ముదాం రవి అన్నారు. గురువారం



సిరికొండ గ్రామంలో జూ. పశువైద్యాధికారి రాజ్ కుమార్ తో కలిసి సర్పంచ్, ఉప సర్పంచ్ రవి, మల్లయ్య జీవాలకు ఉచిత నట్టాల నివారణ మందులను వేశారు. అనంతరం గ్రామస్థులు నూతన సర్పంచ్, ఉప సర్పంచులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న భోగ శ్రావణి

జగిత్యాల రూరల్, డిసెంబర్ 25,ప్రజాజ్యోతి జగిత్యాల రూరల్ మండలం పొలస గ్రామంలో శ్రీ అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ సందర్భంగా ఏర్పాటుచేసిన కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని



ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో మిల్కూరి రాజన్న ఓల్లాల రాజశేఖర్,కూర్మ రమేష్ సంఘ తిరుపతి,గడ్డి మల్లేష్, గోసంగారి నాగరాజు, జుంగోని లత శంకర్, ముద్దం నీలకంఠ, మసీదు వాణి సుధాకర్, కూర్మ రాజు, గడ్డం గంగాధర్, ఉప్పు కిషన్, రెంటం తిరుపతి, ఎడ్ల మల్లయ్య, రెంటం గంగారెడ్డి, బుర్ర వేణు, నడిపి గంగన్న, అటుకుల సులోచన, బిడుదల లక్ష్మణ్, బోనగిరి అనిల్, దశరథ రాజశేఖర్, కత్రోజి భూమేష్, సిద్ధం అఖిల్ మరియు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య కళాశాలలో గుడ్ గవర్నెన్స్ డే


చొప్పదండి, డిసెంబర్ 25(ప్రజా జ్యోతి): నెహ్రూ యువ కేంద్ర, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా చొప్పదండి శ్రీ చైతన్య కళాశాలలో గురువారం “గుడ్ గవర్నెన్స్ డే”కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా




విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రత్నాకర్ అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ , నవతరం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జాగిరి సాయిగణేష్, చల్ల అనూష్, కొత్త అఖిల్, వరుణ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చీకోడ్ గ్రామ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

ముస్తాబాద్, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి ): చీకోడ్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు , ఉపసర్పంచ్ ఆస రంజిత్ మరియు వార్డు సభ్యులు గున్నాల వెంకటస్వామి గౌడ్ గున్నాల రేఖ వెంకటస్వామి



గౌడ్ , బనుక నాగరాజ్ , గొట్టిగల స్వప్న మల్లేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని, ప్రజల ఆశలు నెరవేర్చేలా సమిష్టిగా ముందుకు సాగాలని పలువురు నాయకులు సూచించారు. ప్రజల విశ్వాసంతో గెలిచిన పాలకవర్గం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డి, మేకల అరుణ్ రెడ్డి, ఆరేపల్లి విషa మూర్తి తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, ఆత్మీయ వాతావరణంలో సాగింది

## మాదారం ఏజీ సీఎం చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

### సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు జననం – పాస్టర్ ఏలియా



**కారేపల్లి, డిసెంబర్ 25, ప్రజా జ్యోతి:** సర్వ మానవాళి కోసం జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచానికి చెప్పిన వాక్యం సజీవమైనదని ప్రముఖ వ్యాకోపదేశకులు ఏజీ సీఎం వైస్ ప్రెసిడెంట్ ఎం. ఏలియా అన్నారు. సింగరేణి మండలం మాదారం ఏజీ సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు గురువారం నిర్వాహకులు ఎం. ఏలియా పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్త తండా సర్పంచ్ ధారావత్ మంగీలాల్ హాజరైనారు. కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదిన వేడుకలు నిర్వహించి, నిరుపేద మహిళలకు సర్పంచ్ దారావత్ మంగీలాల్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక విలేకరులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎం. ఏలియా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జనులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభు యేసు ప్రవచనాలు నేటి మానవాళికి మార్గదర్శకులుగా నిలుస్తున్నాయన్నారు. ప్రేమ, దయ, కరుణతోప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని సార్థకం చేసుకోవాలని కోరారు.. దేవుడు పై ప్రేమ నమ్మకం కలిగి ఉండాలని, దేవుని వాక్యం సజీవమైనదని, దేవుని మాటలే బైబిల్ లో రాసిన వచనాల వలే ప్రజలకు చేరుతాయి అన్నారు. ప్రజల మాటల్లో ఆదరణ ఉండదని దేవుని మాటలు వినడం వలన అది మన మనసు లోతుల్లోకి వెళ్లి పరిశీలనా, పరిశోధన చేసి సత్య శీలున్ని చె స్తుందన్నారు. మంచి మాటలువినకుండా దుష్టుడు నిరంతరం అడ్డుపడుతూనే ఉంటాడని, ఏసుక్రీస్తుని నమ్ముకున్న వారు ఆ దుష్టుడికి సైతం లొంగకుండా సద్గుణాలు కలిగి ఉంటారన్నారు. ఏసుక్రీస్తు జన్మ కేవలం ఒక్క అంశానికి సంబంధించింది కాదని, యావత్ విశ్వానికి ఏసుక్రీస్తు జననం పండగ గలా ఉంటుందన్నారు. ఈ విశ్వాన్ని రక్షించేందుకు రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించాడన్నారు. ప్రజలందరూ ఏసుక్రీస్తు పట్ల నమ్మకంతో ఉండాలన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఈసాల సత్యపాల్ జాన్ వెల్స్లి, ఏ. సైమన్, బి సైమన్ ఐజాక్, జమ్మి, టి. రాంబాబు, లక్ష్మీనారాయణ చారి,పాస్టర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### – పాల్గొన్న తుమ్మల యుగంధర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో నిర్వహించిన క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాల్లో డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.సి ఎస్ ఐ చర్చ్, గ్రేస్ మినిస్ట్రీస్, బెరాకా చర్చ్, కల్వరి మినిస్ట్రీస్, ఎల్ షద్దాయ్ తదితర పలు ప్రార్థనా మందిరాలలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, క్రీస్తు జన్మించిన ఈ పవిత్ర దినం క్రైస్తవులకు ఆనందం, ఆశ మరియు ప్రేమను పంచే రోజు అని పేర్కొన్నారు. యేసు క్రీస్తు బోధించిన శాంతి, సత్యం, సేవా భావాన్ని ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అనుసరించాలని పిలుపునిచ్చారు. అలాగే చెడు వ్యసనాలను విడిచిపెట్టి, క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకుంటూ సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ప్రపంచంలో శాంతి నెలకొనాలని,సమాజంలో ప్రేమ, ఐక్యత పెరగాలని కోరుకుంటూ ఖమ్మం నగరంలోని క్రైస్తవ భక్తులందరికీ డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రత్యేక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , తుంపాల కృష్ణ మోహన్ మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బైబిల్ మిషన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



**సత్తుపల్లి డిసెంబర్25(ప్రజా జ్యోతి)** బైబిలు మిషను కర్మెలు షారోను సొగసు మహిమాలయము సత్తుపల్లి లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బైబిలు మిషను చర్చి పాస్టర్ రెవరెండ్ బేతంపూడి వరప్రసాద్ ఈ క్రిస్మస్ వేడుకలను ప్రారంబించారు. యేసు క్రీస్తు యొక్క పుట్టుక చరిత్ర వివరించారు. ఆయన జన్మదినము చరిత్ర ను రెండు భాగాలుగా చేసింది అనగా క్రీస్తు పూర్వం,క్రీస్తు శఖం అని మరియు ఆయన పుట్టినరోజున జ్ఞానులు ఆయను చూచి ఆరాదించినట్లు,మనము ఆరాదించాలని, గొల్లలు చూచి సంతోషించునట్లు మనమును సంతోషించాలని ప్రభువు చూపించిన ప్రేమ దయ, జాలి, కరుణ, మనమును లోకమునకు చూపించిన మాధిరిగా ఉండాలని తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు, వంద మందికి నూతన వస్త్రములు పంపిణీ చేశారు. మూడువందల మందికి అన్న సంతర్పణ చేశారు భర్తలేని అనాధ స్త్రీలకు, వస్త్రములు, ఆర్థిక సహాయము చేశారు పిల్లలు, యవ్వనస్తులు అందరూ క్రీస్తు బాలుని స్తుతించి ఆయనను కొనియాడారు. పాస్టర్ బి చార్లెస్ బెన్ని వాక్యోపదేశం చేశారు, శ్రీ బి దేవదాస్ బెన్ని ఆర్కెస్ట్రా వాయించారు.ఈ కార్యక్రమం లో బి దేవమణి, బి జబ్బి క్యాథరిన్, బి. ఎస్తేరు దేవ ప్రియ,నోయల్, రెనిష్కా, బి స్టీఫెన్ దాస్, వై నీరీక్షణ రావు, జి వెంకట్, కె పౌల్ రాజ్, వై అజయ్,బి వెంకటేశ్వర్లు (వెస్లీ), యం బాలస్వామి,సి మహిమరాజు, జి విజయ్, జి. దాసు, వై అబి, వై మనోహర్, జి యోసేపు, కె బాగ్యరాజు,యు. ప్రేమకుమార్,యం జీవన్, టి పరిశుద్దరావు, సన్నిది స్త్రీలు, ఎస్తేరు ప్రార్ధన కమిటీ, మరనాత యూత్ సంఘసభ్యులు పాల్గోన్నారు.

## ఘనంగా వాజ్‌పేయి జయంతి



**చర్ల, డిసెంబర్ 25:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం భారతీయ జనతా పార్టీ చర్ల మండల కార్యాలయంలో అటల్ జీ (అటల్ బిహారీ వాజ్‌పేయి) జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయనకు పుష్పాంజలి ఘటించారు. మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి నిసుపరిపాలన దినోత్సవం గా నిర్వహించడం జరిగింది అని భారతదేశానికి మూడు సార్లు ప్రధానమంత్రిగా సేవలందించిన గొప్ప నాయకులు అని వాక్చాతుర్యానికి మారుపేరు అని భారత రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న కాలంలో దేశానికి ఎనలేని సేవ చేశారు అని కార్గిల్ యుద్ధంలో దేశాన్ని విజయపథంలో నడిపించడం, పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించడం, సువర్ణ చతుర్భుజ రహదారి వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడం వంటివి ఆయన పాలనకు నిదర్శనాలు అని అందరినీ కలుపుకొనిపోయే సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సిద్ధాంతం నేటికీ స్ఫూర్తిదాయకం అని ఆయన రాజకీయ జీవితం నిస్వార్థానికి, దేశభక్తికి ప్రతీక అని బీజేపీని దేశవ్యాప్తంగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు అని అయన నాయకత్వంలో పార్టీ బలపడి, దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగింది అని ఆయన ప్రసంగాలు, కవిత్వం, దేశభక్తి, మానవతా విలువలతో కూడుకుని ఉండేవి అని ఆయన మాటతీరు వాక్చాతుర్యం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేవి అని అన్నారు .ఈ సందర్భంగా, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్తారపు రత్తయ్య, గునూరి రమణ, మండల ప్రధాన కార్యదర్శి పొడియం నరసింహ,మండల కార్యదర్శి ముత్తారపు శ్రీనివాస చారి, కార్యదర్శి విశ్వనాథం, చుక్క శివ, సరియం ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు జన్మదినం ప్రపంచానికి ఆదర్శం: డాక్టర్ మట్టా

### – చిన్నారులు, పాస్టర్లచే ప్రార్థన చేపించుకున్న మట్టా
### – ప్రతి చర్చ్‌కి కేకు పంపిణీ చేసిన డాక్టర్ మట్టా













**సత్తుపల్లి డిసెంబర్25(ప్రజా జ్యోతి)** ఏసుక్రీస్తు జన్మదిన ప్రపంచానికే ఆదర్శం అని సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని ప్రతి చర్చ్ లోకి ఆయన వెళ్లి కేకు పంపిణీ చేశారు. పాస్టర్లు,చిన్నారులచే ప్రార్థన చేపించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు అత్యంత ప్రీతికరమైన పండుగ క్రిస్మస్ పండగని, ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది జరుపుకునే పండగానే, ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. ఏసుప్రభువు లో ఉన్న ప్రేమ,దయా,జాలి కరుణ ప్రతి ఒక్కరిలో ఉండి ఆయన ఆదర్శంగా తీసుకోవాలని భక్తులకు తెలియజేశారు. అనంతరం ఆలయాల్లో కేకు కట్ చేసి, చిన్నారిలకు,పెద్దలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, తోట సుజలా రాణి,కమల్ పాషా,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, దూదిపాల్ల రాంబాబు, యూనిస్, దీపక్, రామారావు, పాస్టర్ నందికోల యాకోబు, ప్రసాద్, జ్యోతి,కుమారి, అనూషా, నాని, స్వామి, చింటూ, భారతి, రవీందర్, సత్యనారాయణ, ఉమా, సురేష్, సువర్ణ, శిరీషా, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా వైభవోపేతంగా క్రిస్మస్ వేడుకలు

### - ఆర్సీఎం సిఎస్ఐ కృపా మందిరాలు పెంతుకోస్తు చర్చిల్లోని క్రిస్మస్ వేడుకలు



**ఆళ్లపల్లి.డిసెంబర్25.ప్రజా జ్యోతి** మండలంలోని రోమన్ క్యాథలిక్మిషన్(ఆర్సీఎం)దక్షిణ ఇండియా సంఘం(సిఎస్ఐ), కృపామందిరం, అగ్నిమినిస్ట్రీ, పలు పెంతుకోస్తు చర్చిల్లో లోకరక్షకుడైన ఏసుక్రీస్తు జన్మదిన మహోత్సవం క్రైస్తవ భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నామని ఆర్సీయం చర్చ్ విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జేసు సుప్రసాద్, సిఎస్ఐ పాస్టర్లు గుజ్జర్లపూడి ఏసుపాదం, లింగాల శామ్యూల్, మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పరమ అశోక్, పాస్టర్లు తెలిపారు.కరుణామయుడు, ప్రపంచ శాంతికి మార్గదర్శకం ఏసుప్రభు బోధనలని, గ్రామాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. ప్రతి క్రైస్తవ భక్తుడు సత్ప్రవర్తనతో సన్మార్గంలో నడవాలని, నిజాయితీ సేవాభావంతో జీవించాలని,సహనం ఐక్యత ప్రేమతో నిన్నువలె నీపొరుగు వారిని ప్రేమించేలా ముందుకు సాగాలని భక్తులకు బోధించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు.కార్యక్రమంలో డిఎస్ఎస్ సుపిరియర్ సిస్టర్ ప్రశాంత, మహిత, దామరీస్,జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్, ఉపదేశులు కిరణ్, అంతోని, నాగేశ్వరరావు, రాములు, సంఘనాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, మల్లిపెద్ది కన్నయ్య,చిరంజీవి, చంటి, చంద్రకాంత్, స్వామిదాస్, లాజర్, ప్రసాద్, బాబు,సుధాకర్, జీవన్, నవీన్, భరత్, శృచిల్, బన్నీ, రత్తయ్య, అబ్బాస్, దిలీప్, నవీన్, ప్రవీ ణ్, రాజు, స్టాలిన్, రాము, మరి యుదళం సభ్యులు, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా జై జీసస్ టీం ఆధ్వర్యంలో అన్నదానం





**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జై జీసస్ టీం ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్ ఆటో స్టాండ్ వద్ద అన్నదానం (ప్రేమ విందు) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కేటిపియస్ 5,6 దశల చీఫ్ ఇంజినీర్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ మాట్లాడుతూ,ఏసు క్రీస్తు చూపిన మార్గం సర్వ మానవాళికి ఆచరణీయమని అన్నారు.శాంతి, సహనం,ప్రేమ,ఇతరుల పట్ల జాలి, సహాయ గుణం ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏం.డేవిడ్,కాల్వ ప్రకాష్,గంగుల నరేందర్ రెడ్డి,సాలీ భాస్కర్,రోహిత్,రాజేందర్, సోమిరెడ్డి,ఆర్. సంజీవ్ కుమార్, మల్లేష్,కుమార్, శివ,అనంత్, సింధు తపస్వీ, వీరు నాయక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

### - పాల్గొన్న లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ
### - ఉప సర్పంచ్ తడికల నరేష్





**చర్ల డిసెంబర్ 25:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం లింగాపురం గ్రామంలో బెతేల్ ప్రార్థన మందిరంలో క్రిస్టమస్ సందర్భంగా చర్చి పాస్టర్ సవరపు సంతోష్ కుమార్ శ్రీమతి సారోను ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమని పంచుకుంటూకరుణ శాంతి ప్రపంచానికి సాటి చెప్పాలని దైవ కుమారుడై ఏసుక్రీస్తు నేడు కృపామయుడై నేడు పశువుల పాకలో జన్మించాడు అని ప్రపంచానికి ఈరోజు ఎంతో ముఖ్యమైన రోజుగా క్రైస్తవులు భావిస్తారు అని అన్నారు. ఘనంగా క్రిస్మస్ కేక్ కట్ చేసారు . ఈ కార్యక్రమం లో లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ ,ఉప సర్పంచ్ తడికల పాల్గొన్నారు . నాని మాట్లాడుతూ, పండుగను ప్రజలందరూ ఐక్యతతో జరుపుకోవాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామంలో మనలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.గ్రామ పెద్దలు, చర్చి సంఘస్తులు సభ్యులు, యువత మహిళలు పాల్గొన్నారు. అనంతరం అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం శాంతియుతంగా, సంతోషకర వాతావరణంలో సాగగా సర్పంచ్ వార్డ్ మెంబర్స్ నాయకుల ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీ చేసారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, ముత్యాల సంపత్ కుమార్, కాకర్ల కుమార్ ,అడ్డగర్ల రాఘవేంద్ర, మొడియం ఆదినారాయణ ,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చర్చిలకు కేకులు పంపిణీ చేసిన సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ





**తల్లాడ, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని గొల్లగూడెం కిష్టాపురం పంచాయతీలో ఉన్న చర్చిలకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కోడూరు ఉమాదేవి వీర కృష్ణ దంపతులు కేక్, స్వీట్ బాక్సను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోటపల్లి నాగలక్ష్మి, వార్డ్ మెంబర్లు కోడూరు దుర్గారావు, బొగ్గుల కృష్ణకుమారి, ఇలా సాగరపు వెంకట్రావు, ఇలా సాగరపు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన



**పాల్వంచ (టౌన్),డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):**(పెద్దమ్మగుడి)దేవస్థానములో గురువారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి ఘనంగా సువర్ణ పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు.దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా పుష్పార్చన చేపట్టారు.ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి హారతి,మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్దమ్మతల్లిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలకమండలి సభ్యులు పెండ్లి రామిరెడ్డి,చెవుగాని పాపారావు,చెనిగారపు శ్రీనివాసరావు,దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎంప్లాయిస్ కాలనీలో ఘనంగా క్రిస్మస్ సంబురాలు



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):** పాల్వంచ పట్టణంలోని గట్టాయిగూడెం ప్రాంతంలో ఉన్న విద్యుత్ ఎంప్లాయిస్ కాలనీలో గురువారం క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు సమూహంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుంటూ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రీస్తు బోధనలు,ఆయన సందేశాలపై విశదీకరణ చేసి ప్రేమ,శాంతి,సహన మార్గాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో గుర్రం వెంకటరత్నం,లింగం చంద్రరావు,సత్యనారాయణ,బంక మనోహర్,గంజి శ్రీను,కాంపాటి ఈశ్వరరావు,గోధుమల కిరణ్, ఆవుకు ప్రకాష్‌తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వాలీబాల్ కిట్టు అందజేత



**చర్ల, డిసెంబర్ 25:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం గన్నవరం గ్రామంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గన్మెన్ పర్షిక బాలరాజు (పోలీసు) గన్నవరం గ్రామం యూత్ కి వాలీబాల్ కిట్టును ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి చేతులమీదుగా అందించారు . ఈ సందర్భంగా ఉప్పరగూడెం సర్పంచ్ నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా అవసరమని క్రీడలలో ఉత్తమ ప్రదర్శన కనిపించిన వారికి భవిష్యత్తులో మంచి సదవకాశాలు లభిస్తాయి అని కావున వాలీబాల్ కిట్టు గ్రామ ప్రజలకు అందజేసిన పర్షిక బాలరాజుకు ధన్యవాదాలు తెలియజేస్తూ క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనపరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి గన్నవరం గ్రామం పెద్దలు , వార్డ్ మెంబర్లు, పోలీస్ డిపార్ట్మెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

### మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

సిద్ధిపేట,డిసెంబర్25(ప్రజాజ్యోతి): అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు.
గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు



కమిషన్‌ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

## పరిపాలనా దక్షత.. ఉన్నత విలువలు

### అవే వాజ్‌పేయ్ ఉన్నత భావాలున్న నేత

### 101 జయంతి సందర్భంగా కిషన్ రెడ్డి నివాళి

హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.అటల్ జీ 101వ జన్మదినం



సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు.
పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో అదుపుతప్పిన కారు

### ప్రమాదంలో నలుగురు మహిళల మృతి

### మృతులను కాగజ్‌నగర్ వాసులుగా గుర్తింపు

కాగజ్‌నగర్,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి): క్రిస్మస్ పండగ పూట దేశంలో పెను విషాదలు చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజున కర్ణాటకలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 17 మంది మృతి చెందిన ఘటన జరిగి కొన్ని గంటలు కూడా గడవక ముందే... అటు మహారాష్ట్రలో మరో ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యం కోసం వెళ్లి వస్తున్న వారిని మృత్యువు కబళించింది. వైద్యం నిమిత్తం మహారాష్ట్ర వెళ్లిన ఓ పేద కుటుంబం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తెలంగాణ రాష్ట్రం కొమురం భీం జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా దేవాడ దగ్గర ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ జాకీర్ కుటుంబ సభ్యులు, తమ బంధువులతో కలిసి వైద్యం కోసం మహారాష్ట్ర నాగపూర్‌లోని ఓ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యం చేయించుకున్న అనంతరం తిరిగి సొంతూరుకు బయలుదేరిన సమయంలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. రేవాడ సమీపంలోని ఓ బ్రిడ్జ్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారిలో నలుగురు మహిళలు మృతి చెందారు. మృతులు సల్మా బేగం, శబ్రీమ్, అఫ్జా బేగం, సహారగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ కుటుంబంలోని నలుగురు చనిపోవడంతో కాగజ్‌నగర్‌లో విషాదం నెలకొంది.

## తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని కాషాయ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటీపీ రాజకీయాలు తెలంగాణలో చెల్లదంటూ స్పష్టం చేశారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై నెపం పెడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో కృష్ణా జలాల్లో 299 టీఎంసీల నీటి కోసం ఒప్పదం చేసింది ఎవరనీ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు కమలం పార్టీ నేతలు. తెలంగాణకు నీటి వాటాలో అన్యాయం చేసింది కేసీఆరేనని ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి ఓటీపీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇప్పుడు తెలంగాణకు సరైన నీటి వాటా తీసుకురావడంలో విఫలం అవుతోందని మండిపడ్డారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గతంలో కృష్ణా నీటిని తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇదే అంశంపై తమ వాదనను బలంగా వినిపిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికే నీటి వాటాలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని బీజేపీ నేతలు ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై సమగ్ర సమాచారం అందిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

# వేలకోట్లు సంపాదనలో ఇద్దరు మంత్రులు

మొదటిపేజీ తరువాయి..

ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో



సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముదుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

బస్సును లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు



సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ లారీ ఢీకొట్టింది. లారీ.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 17 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయ రహదారి-48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నారు. చిత్రదుర్గ, తుమకూరు జిల్లాల పరిధిలోని అధికార యంత్రాంగం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి అతివేగం, పొగమంచు కారణమని భావిస్తున్నారు. బస్సుతో పాటు కంటెయినర్ లారీకి కూడా మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్, కో డ్రైవర్ అందులోంచి దూకి తప్పించుకున్నారు. మరికొందరు ప్రయాణికులు అద్దాలను పగులగొట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. వారిలో గగన, రక్షిత అనే యువతులు ఉన్నారు. తమ స్నేహితురాలు రష్మి కనిపించడం లేదని వారు కన్నీరుమున్నీరయ్యారు. ప్రయాణికుల్లో కొంతమందికి గాయాలు కావడంతో వారిని సిరా, హిరాయూరు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రయాణికుల్లో కొందరి పేర్లను అధికారులు గుర్తించారు. ఆ వివరాల ప్రకారం.. బస్సులో మంజునాథ్, సంధ్య, శశాంక్, దిలీప్, ప్రీతీశ్వరన్, వి బిందు, కె కవిత, అనిరుధ్ బెనర్జీ, అమృత, కల్పన, ప్రజాపతి, ఎం శశికాంత్, విజయ్ భండారీ, నవ్య, అభిషేక్, హెచ్.కిరణ్‌పాల్, ఎం.కీర్తన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పీఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున నష్టపరిహారం అందించనున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది.

## ఢాకాలో హిందువులపై ఆగని దాడులు

### మరో హిందూ యువకుడి దారుణ హత్య

ఢాకా,డిసెంబర్25(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు రోజురోజుకూ క్షీణిస్తున్నాయి. హిందూ మైనారిటీలే లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. దీపూ చంద్ర దాస్ ఉదంతం మరవకముందే మరో హిందూ వ్యక్తిని గ్రామస్థులు కొట్టి చంపిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. రాజ్‌బరి జిల్లాలో బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుందని స్థానిక మీడియా పేర్కొంది. డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ.. గ్రామస్థులు అతడిపై దాడికి పాల్పడినట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు. రాజ్‌బర్ జిల్లా పంగ్సా సర్కిల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అమృత్ మొండల్ (29) అలియాస్ సామ్రాట్‌పై బుధవారం రాత్రి గ్రామస్థులు దాడి చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఘటనా స్థలికి చేరుకున్న సామ్రాట్‌ను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం వేకువజామున 2 గంటల సమయంలో మృతిచెందాడు. సామ్రాట్ అనుచరుల్లో ఒకడైన మొహ్మద్ సెలిమ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి ఒక పిస్టల్, షూటర్ గన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. షేక్ హసీనా దేశం వీడిన తర్వాత సామ్రాట్ కొద్ది రోజులు అజ్ఞాతం గడిపాడని, ఇటీవలే గ్రామానికి తిరిగి చేరుకున్నాడని వెల్లడించారు. దీపూ చంద్రదాస్‌పై దాడి తర్వాత ఓ మైనారిటీ వ్యక్తిపై మూకదాడి జరగడం ఈ ఘటనపై అనుమానాలకు తావిస్తోంది.

## రేవంత్ రెడ్డి భాష మార్చుకో

### లేకుంటే ప్రజలే నిన్ను మార్చేస్తారు

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హితవు

హైదరాబాద్,డిసెంబర్25(ప్రజాజ్యోతి): సిఎం రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హితవు పలికారు. బూతుల పురాణం మాట్లాడడమే సరిపోతుందని, కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టగానే రేవంత్ రెడ్డికి లాగు తడిచి పోయిందన్నారు.. అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే వైన్స్ లు బంద్ చేయాలి. రేవంత్ రెడ్డి ఇంట్లో ఉండే బంధువులు మందు తాగడం లేదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఉన్నంత కాలం దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కావడం ఖాయం అన్నారు. రేవంత్ రెడ్డి ఉన్నంత కాలం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందన్నరు. కేటీఆర్ కంటే అందగాడివా..? నువ్వు రేవంత్ రెడ్డీ... మేకపోతులా ఉండే నువ్వు కేటీఆర్ అందం గురించా మాట్లాడేది..? అని ప్రశ్నించారు. హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్, హరీష్ రావు గురించా నువ్వు మాట్లాడేది. తెలంగాణ బాపు కేసీఆర్‌ను పట్టుకొని నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నావు. కేటీఆర్‌ను పట్టుకొని నీ అవ్వా అని మాట్లాడతవా. బూతులు తిట్టే వాడు మా ఊర్లో ఒకడు ఉన్నడు, వాడికి నీకు పోటీ పెడతాం. రేవంత్ రెడ్డి భాష చూస్తుంటే సొంత మనవడే భయపడేలా ఉన్నాడని చిరుమర్తి అన్నారు. పిట్టలదొర కంటే హీనంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. కేసీఆర్‌కు నాలుగున్నర కోట్ల మంది దీవెనలు ఉన్నాయని గుర్తుంచుకో అంటూ హెచ్చరించారు.

## నీళ్లు కొడుతుండగా విద్యుత్ షాక్

నల్లగొండ,డిసెంబర్25(ప్రజాజ్యోతి): కొత్తగా నిర్మిస్తున్న ఇంటి పిల్లర్లకు నీళ్లు కొడుతుండగా విద్యుత్ షాక్‌కు గురై తండ్రి, కొడుకు మృతి చెందిన ఘటన చివ్వెంల మండల కేంద్రంలో విషాదం నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని 7జీ కాలనీలో నివాసం ఉంటున్న మాదాసు బుచ్చయ్య (48) సొంత పైసలతో కొత్త ఇల్లు కట్టుకుంటున్నాడు. ఇంటి నిర్మాణానికి బుధవారం మట్టి తరలింపు పనులు చేపట్టారు. గురువారం సాయంత్రం పిల్లర్లకు నీళ్లు కొట్టేందుకు ట్రాక్టర్ ట్యాంకర్‌లో మోటర్ వేసి, నీళ్లు కొడుతుండగా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో బుచ్చయ్య కుప్పకూలాడు. కొద్దిసేపటికి అక్కడికి వచ్చిన చిన్న కుమారుడు మాదాసు లోకేష్ (22) సైతం ట్యాంకర్‌ను తాకడంతో అతడూ విద్యుత్ షాక్‌కు గురై కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి తండ్రీకొడుకులను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ బుచ్చయ్య, లోకేష్‌ను పరిశీలించిన వైద్యులు వారిద్దరు అప్పటికే ఇద్దరూ మృతి చెందారని చెప్పారు. తండ్రీకొడుకు ఒక్కసారే మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు.

## ఉమ్మడి ఎపిలో దోపిడీ పునరావృతం

మొదటిపేజీ తరువాయి..

కృష్ణ గోదావరి నీళ్లు దోపిడికి గురవుతూ హక్కులకు భంగం వాటిలోతోందని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అదేందని అడిగిన వారిపై ఎదురుదాడికి ప్రయత్నిస్తుందని



మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనుభవం లేదని కేసీఆర్ ఏదైనా చెబితే పాజిటివ్‌గా తీసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ లక్ష మందితో సభపెడితే కృష్ణ జలాలపై శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. బనకచర్లపై కూడా అంతే నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని, ఎదిరించి ఉద్యమం చేపడతామంటే దిగి వచ్చారని అన్నారు. కృష్ణా నదికి చంద్రబాబు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నడని, ఇరిగేషన్ మంత్రి అవగాహన లోపంతో, తెలివి తక్కువ తనంతో 40 టీఎంసీలకు ఒప్పుకొని ఉత్తరం రాసిండని చెప్పారు. 90 టీఎంసీల నీటిని మహబూబ్‌నగర్ రంగారెడ్డిలకు అందించేందుకు గతంలో 27 వేల కోట్లు ఖర్చుపెట్టామని, మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయకుండా 40 టీఎంసీలకు ఒప్పుకుని మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసింద్రని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ గంటపాటు నీళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించాడని, ఎవరిపై విమర్శ చేయలేదని చెప్పారు. చంద్రబాబు, నరేంద్ర మోడీ రాష్ట్రాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు. మోడీ, చంద్రబాబులు రేవంత్‌రెడ్డి అవసరమని, ప్రజలకు అవసరం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. మోదీ, చంద్రబాబుల కోసం ప్రజల గొంతు ఎండబెడతామంటే ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్.. ప్రభుత్వం తోలు తీస్తా అన్నారని, స్ట్రీట్ ఫెలోస్ గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి తాము కూడా నోటికొచ్చినట్లు మాట్లాడగలమని, కానీ ఆ భాషను తాము మాట్లాడమని అన్నారు. రేవంత్ రెడ్డిది కంపు నోరని, మురికి కాలువ కంపు కంటే అధ్వాన్నమని విమర్శించారు. రేవంత్‌ది ఏ కోశాన కూడా కేసీఆర్ స్థాయి కాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోదని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే మాటలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని మాట్లాడాలని, సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలే రేవంత్ రెడ్డిని బండరాళ్లు కట్టి మున్సిపల్ చెత్త పారేసినట్లు మూసీలో పడవేస్తరని అన్నారు. కేసీఆర్‌కు సమాధానం చెప్పలేక బూతు మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. కేసీఆర్ ప్రజల్లోకి వస్తుంటే భయం ఎందుకు..? దమ్ముంటే కేసీఆర్ ప్రశ్నకు సమాధానం చెప్పు అని సవాల్ చేశారు.నువ్వు, నీ పోలీసులు అధికారులతో ఎన్ని పన్నాగాలు పన్నినా టీఆర్ఎస్ సైనికులు అధ్యక్షులు పోరాటంతో గెలుపొందారని జగదీశ్‌రెడ్డి అన్నారు. 'కేసీఆర్ నీ బండారం బయటపెడతాడని భయంతో బూతులు మాట్లాడుతున్నవ్.. నువ్వు ఎంత దిగజారినా మేం ఆ స్థాయికి రాము' అని ఎద్దేవా చేశారు. దొంగ రాతలు రాస్తూ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్న మీకు ప్రజల చేతుల్లో శిక్ష పడుతుందని అన్నారు. రేవంత్‌రెడ్డీ కేసీఆర్ ముందు నీ కుప్పి గంతులు మానుకో అని హెచ్చరించారు.

## కొల్లూరులో జంట హత్యల కలకలం

సంగారెడ్డి,డిసెంబర్25(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లాలో జంట హత్యలు కలకలం రేపాయి. ఓ మహిళ ఆమె కొడుకును హత్య చేసిన యువకుడు అనంతరం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కర్ని గ్రామానికి చెందిన శివ, మహబూబ్ నగర్ జిల్లా వనపర్తికి చెందిన చంద్రకళ గత కొంతకాలంగా కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేపీ కాలనీలో లీవ్ ఇన్ రిలేషన్ షిప్‌లో ఉంటున్నారు. చంద్రకళకు ఇప్పటికే పెళ్ళై ఒక కుమారుడు ఉన్నాడు. ఏమయ్యిందో తెలియదు కానీ బుధవారం రాత్రి చంద్రకళ, ఆమె కుమారుడు రేవంత్ (14)ను శివ హత్య చేశాడు. అనంతరం తాను గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శివను చికిత్స కోసం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. హత్యలకు గల కారణాలు ఆరా తీస్తున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967